ప్రజాశక్తి

మంగళవారం 18 ఏప్రిల్ 2023

8 పేజీలు

విశాఖపట్నం అనకాపల్లి

పరిశీలనలోనే రైల్వే జోన్ డిపిఆర్

◆ రాయగడ డివిజన్, సౌత్ కోస్ట్ రైల్వే పనులకు నిధుల లింకు

◆ రూ.170 కోట్ల ప్రాథమిక పనులకు రూ.106 కోట్లు గతంలో విడుదల

ప్రజాశక్తి – గ్రేటర్ విశాఖ బ్యూరో

రైల్వే జోన్ విశాఖ కేంద్రంగా వచ్చి తీరుతుందా ? అంటే రైల్వే వర్గాలు మాత్రం కచ్చితంగా వస్తుందనే చెబుతున్నాయి. అయితే ఎప్పుడన్నదే సందేహం. నగరంలోని రైల్వే డిఆర్ఎం కార్యాలయం సమీపంలోని వైర్‌లెస్ కాలనీలో 12 ఎకరాల వరకూ అవసరమైన భూమి అందుబాటులో ఉన్నా విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ (సౌత్ కోస్ట్ రైల్వే జోన్) పనులపై కేంద్రం ఇంకా డిపిఆర్‌ను సమీక్షిస్తూనే ఉన్నట్లు తెలుస్తోంది. 2022 నవంబర్ 11న విశాఖకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వచ్చి పలు పనులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన నేపథ్యంలో బిజెపి రాష్ట్ర, విశాఖ జిల్లా నాయకులు రైల్వేజోన్‌కు శ్రీకారం చుడుతున్నట్లు ప్రచారం చేసుకున్నారు. అయితే, మాట మాత్రంగానైనా రైల్వే జోన్ గురించి మోడీ ప్రస్తావించలేదు. 2022 నవంబర్ 10న రూ.106.89 కోట్లను బడ్జెట్‌లో కేటాయించినప్పటికీ నూతనంగా ఏర్పాటైన ఒడిశాలోని రాయగడ డివిజన్ పనులకు కలిపి కేంద్రం ఇవ్వడంతో రైల్వే జోన్ పనుల శ్రీకారానికి ఒక ఆటంకంగా మారింది. 2020-2021లో బడ్జెట్ అంచనా ప్రకారం

రూ.170 కోట్లు రాయగడ డివిజన్‌కి, సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌కి రావాల్సి ఉన్నా పైన తెలిపిన నిధులకే అనుమతి లభించింది. రాయగడలో డివిజన్ పనులు శరవేగంగా సాగిపోతున్నాయి. దక్షిణ కోస్తా రైల్వే జోన్ పనులు మాత్రం పూచిక పుల్లయినా కదల్లేదు. కేంద్ర రైల్వే బోర్డు ఇటీవలే ఓ ఆర్‌టిఐ దారునికి సమాధానం ఇస్తూ రైల్వే జోన్ పనులపైనా, డిపిఆర్‌పైనా ఇంకా సమీక్షిస్తున్నట్లు వెల్లడించడం చూస్తే జోన్ రాక కోసం ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలు కళ్లు కాయలు కాయాల్సిందేనా ? అన్న అనుమానాలు కలుగుతున్నాయి.

ముడసర్లోవ వద్ద 42 ఎకరాలనూ రైల్వేకు జమ చేయని జివిఎంసి

నగరంలోని ముడసర్లోవ వద్ద రైల్వేకు చెందిన 42 ఎకరాలను జివిఎంసి ఇంకా రైల్వే శాఖకు అప్పగించకపోవడం కూడా జోన్ పనులకు ఒక గుదిబండగా మారిందని రైల్వే అధికారులు చెబుతున్నారు. ముడసర్లోవలో జివిఎంసి చేపడుతున్న సోలార్, ఇతర ప్రాజెక్టుల మధ్యలో రైల్వేకు చెందిన 42 ఎకరాలు ఉండిపోయింది. ఎఫ్ఎంబిలో దీన్ని వేరుగా చూపించి రైల్వేకు కేటాయించాల్సి ఉన్నా ఆ దిశగా జివిఎంసి చర్యలు తీసుకోవడం లేదు.

రైల్వే క్వార్టర్స్, ఇతర మౌలిక వసతుల కోసం ఈ స్థలాన్ని కూడా రైల్వే జోన్ ఏర్పాటైన తర్వాత వినియోగించాలని రైల్వే భావిస్తోంది. నగరంలోని వైర్‌లెస్ కాలనీలో 12 ఎకరాలు ఇప్పటికే సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ప్రధాన కార్యాలయం కోసం సిద్ధంగా ఉంది. సుమారు 8 అంతస్తుల భవంతి నిర్మించాలని గతంలో డిపిఆర్‌లో నిర్ణయించారు. ఒక్కొక్కటీ క్లియర్ చేసుకుంటూ రైల్వే శాఖ పనుల ప్రగతిని సమీక్షించేందుకు సిద్ధం అవుతోంది. రైల్వే జోన్‌కు త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయని ఓ ఉన్నతాధికారి వెల్లడించారు.

అనకాపల్లిలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు

పిఎసిఎస్‌ల ప్రైవేటీకరణ తగదు

విశాఖ, అనకాపల్లి కలెక్టరేట్ల వద్ద ధర్నాలు

వార్త 5లో..

పథకాల అమలులో

సచివాలయాలు కీలకపాత్ర

ప్రజాశక్తి – ఎంవిపి.కాలనీ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు చేరవేయడంలో సచివాలయాలది కీలకపాత్ర అని విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. సోమవారం ఉదయం తన కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని సచివాలయాల పరిధిలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు సరిగా చేరడం లేదని ఫిర్యాదులు వస్తున్నట్లు చెప్పారు. వీటిని పరిష్కరించేందుకు జిల్లా కలెక్టరేట్‌లోని గ్రామ, వార్డ్ సచివాలయం మిగతా 2లో..

బిజెపి ఓటమితోనే దేశానికి రక్షణ

వార్త 8లో..

బిఆర్.అంబేద్కర్ గురుకులాల్లో ప్రవేశాలు

వార్త 3లో..

అడ్వర్‌టైజ్‌మెంట్ ట్యాక్స్ రద్దు చేయండి

వార్త 2లో..

క్లాప్ డ్రైవర్ల నిరసన

ప్రజాశక్తి – కలెక్టరేట్ : జివిఎంసి పరిధిలో పనిచేస్తున్న క్లాప్ డ్రైవర్లకు కనీస వేతనం రూ.18,500 ఇవ్వాలని, ఎస్ఎఫ్ఎఫ్ సక్రమంగా అమలు చేయాలని, పబ్లిక్ హెల్త్‌లో పనిచేస్తున్న వీరికి హెల్త్ అలవెన్స్ అమలు చేయాలని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద క్లాప్ డ్రైవర్లు నిరసన తెలిపారు. అనంతరం జివిఎంసి కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లాప్ డ్రైవర్ల సమస్యలను పరిష్కారం చేయాలని సోమవారం నుంచి టోకెన్ సమ్మెకు వెళ్లాలని యూనియన్ నిర్ణయించినప్పటికీ.. కొత్తగా వచ్చిన కమిషనర్ ఆదేశాల మేరకు సమ్మెను వాయిదా వేసినట్టు తెలిపారు. అయినప్పటికీ కాంట్రాక్టర్ కార్మికులకు వాహనాల తాళాలు ఇవ్వకుండా విధులకు ఆటంకం కల్పించారన్నారు. కాంట్రాక్టర్ తప్పిదాన్ని అధికారులు వెనకేసుకొస్తూ కార్మికులపై విరుచుకుపడడం సరైనది కాదన్నారు. అనేకమంది కమిషనర్లు మారుతున్నప్పటికీ కార్మికుల సమస్యలు మిగతా 2లో..

సిపిఎం సీనియర్ నేత

మళ్ల సత్యనారాయణకు ఘన నివాళి

ప్రజాశక్తి – అనకాపల్లి

సిపిఎం సీనియర్ నాయకులు మళ్ల సత్యనారాయణ (64) సోమవారం సాయంత్రం అనకాపల్లిలోని తన ఇంటివద్ద కన్నుమూశారు. ఆయన కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. అనకాపల్లి పట్టణంలో పలు కార్మిక సంఘాలు ఏర్పాటు చేయడంలోనూ, పోరాటాలు నిర్వహించడంలోనూ ఆయన చురుకైన పాత్ర పోషించారు. ఆయన మృతి వార్త తెలిసిన వెంటనే పెద్ద సంఖ్యలో సిపిఎం, ప్రజా సంఘాల నేతలు తరలివచ్చారు. అనకాపల్లి పట్టణంలోని అన్ని రాజకీయ పార్టీల నేతలూ వచ్చి మళ్ల పార్థివ దేహం వద్ద నివాళ్లర్పించారు.

మళ్ల పార్థివదేహం వద్ద నివాళ్లర్పిస్తున్న సిపిఎం నేతలు

మళ్ల సత్యనారాయణ (ఫైల్)

పలువురు సంతాపం

మళ్ల సత్యనారాయణ మృతిపై సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.పుణ్యవతి, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ, సిఐటియు అనకాపల్లి జిల్లా అధ్యక్ష, మిగతా 2లో..

తలసేమియా బాధితులకు అండగా రెడ్‌క్రాస్

ప్రజాశక్తి – కలెక్టరేట్ : తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు విశాఖ నగరంలో ఉన్న రెడ్‌క్రాస్ సంస్థలో రక్తాన్ని ఉచితంగా ఇవ్వడంతో పాటు ఆ రక్తాన్ని బ్లడ్‌బ్యాంక్‌లోనే ఉచితంగా ఎక్కించనున్నట్లు రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ వై.శివనాగేందర్ రెడ్డి తెలిపారు. సంస్థ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ ఏడు నుంచి పది మంది వరకు ఈ వ్యాధికి గురైన చిన్నారులు ఈ సౌకర్యాన్ని ఉచితంగా పొందుతున్నారని, ఈ రకంగా తమ సంస్థలో నమోదైన వారు దాదాపు 250 మంది వరకు ఉన్నారని తెలిపారు. రెగ్యులర్‌గా రక్తదానం చేసేవారిలో సుగర్, బిపి కంట్రోల్‌లో ఉంటాయన్నారు. కావున రక్తదానానికి అందరూ ముందుకు రావాలన్నారు. రక్తం అర్జెంటుగా కావలసినవారు రెడ్‌క్రాస్ సొసైటీని సంప్రదిస్తే కేవలం వెయ్యి రూపాయలకే మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

మళ్ల సత్యనారాయణకు ఘన నివాళి

ప్రధాన కార్యదర్శులు ఆర్.శంకరరావు, జి.కోటేశ్వరరావు, విశాఖ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెఎం.శ్రీనివాసరావు, ఆర్‌కెఎస్‌వి.కుమార్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. సిఐటియు రాష్ట్ర కమిటీ సంతాపం ప్రకటించింది. అనకాపల్లి ప్రాంతంలో సిఐటియు ఉద్యమం నిర్మించడంలో సత్యనారాయణ కీలకపాత్రను సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి.నాగేశ్వరరావు, సిహెచ్.నర్సింగరావు గుర్తు చేసుకున్నారు.

ఘన నివాళి

సత్యనారాయణ పార్థివ దేహంపై సిపిఎం నాయకులు బాలకృష్ణ, గంటా శ్రీరామ్, ఆర్.శంకర్‌రావు, గంటా సురేష్, తరుణ్, ఈశ్వరరావు తదితరులు ఎర్రజెండా కప్పి నివాళ్లర్పించారు. సంతాపం ప్రకటించిన వారిలో సిఐటియు జిల్లా కోశాధికారి వివి.శ్రీనివాసరావు, జిల్లా నాయకులు ఎం.అప్పలరాజు, గనిశెట్టి సత్యనారాయణ, తెలుగుదేశం నాయకులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, పట్టణ అధ్యక్షులు డాక్టర్ నారాయణరావు, ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ, కుప్పిలి జగన్మోహన్, బోడి వెంకటరావు, మళ్ల గణేష్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, ప్రజా రాజకీయ వేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్ బాబు, గౌరి గ్రంథాలయ అధ్యక్ష, కార్యదర్శులు కాండ్రేగుల వెంకటరమణ, పాలకవర్గ సభ్యులు, జిల్లా ముఠా వర్కర్ల సంఘం, బైపాస్ ముఠా వర్కర్స్ యూనియన్, హమాలీ వర్కర్స్ యూనియన్, అనకాపల్లి వర్తక సంఘం నేతలు ఉన్నారు.

ఉద్యమ నేపథ్యం

మళ్ల సత్యనారాయణ 1980లో ఎస్‌ఎఫ్‌ఐలో చేరారు. కొంతకాలం డివైఎఫ్‌ఐలో పనిచేశారు. 1982లో సిపిఎం సభ్యత్వం తీసుకున్నారు. సిఐటియు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఉపాధ్యక్షులుగా, అనకాపల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. అనకాపల్లి పట్టణంలో ముఠా కళాసీలు, మున్సిపల్ కార్మికులు, ఇసుక బళ్లు కార్మికులు, వ్యవసాయ పరిశోధన కేంద్ర కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారు. కొలగార్ల సంఘం, కళాసీల సంఘాల సభ్యులతో కో - ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటుచేసి కార్మికుల పిల్లలకు విద్య, వైద్యం వంటి సౌకర్యాలు కల్పించారు. గౌరీ గ్రంథాలయ ఛైర్మన్‌గానూ, ఎఎంఎఎల్ కళాశాల కరస్పాండెంట్‌గానూ బాధ్యతలు నిర్వహించారు. రెండు సార్లు అనకాపల్లి మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. కోవిడ్ కాలంలో విశేష సేవలందించారు. సత్యనారాయణకు భార్య సరోజిని, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమారుల్లో డాక్టర్ జగదీష్ విజయవాడ విట్స్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా, రెండో కుమారుడు సుందర వాసు బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తున్నారు. అంత్యక్రియలు మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తామని కుటుంబీకులు తెలిపారు.

తలసేమియా బాధితులకు అండగా రెడ్‌క్రాస్

రక్తాన్ని సరఫరా చేస్తామని తెలిపారు. రెడ్ క్రాస్ సంస్థ రక్త సరఫరానే కాకుండా ఓల్డ్ ఏజ్ హోమ్ నైట్ సెంటర్, జివిఎంసి హాస్పిటల్ కూడా నడుపుతోందని తెలిపారు. సమావేశంలో సెక్రటరీ ఇ.రవికుమార్, డిసి సంతోష్, నైట్ సెంటర్ మేనేజర్ మురళి పాల్గొన్నారు.

క్లాప్ డ్రైవర్ల నిరసన

పరిష్కరించకపోవడం దుర్మార్గమన్నారు. కాంట్రాక్టర్ ముఖ్యమంత్రి బంధువు కావడంతో కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదని దుయ్యబట్టారు. కార్యక్రమంలో జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు టి.నూకరాజు, ప్రధాన కార్యదర్శి ఉరుకూటి రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.కృష్ణారావు, ఆఫీస్ బేరర్స్ జెఆర్.నాయుడు, రమణ, అనీల్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్

సచివాలయాలు కీలకపాత్ర

కార్యాలయంలో సచివాలయాల కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కాల్ సెంటర్ ద్వారా ఆయా శాఖలకు చెందిన ఉన్నతాధికారులు వారి శాఖ ద్వారా అందించే సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఎందుకు చేరడం లేదో తెలుసుకుని పరిష్కారం చూపవచ్చునన్నారు. ప్రతి కార్యాలయ ఉన్నతాధికారి దీనిని వినియోగించుకోవాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శిశుఆధార్ నమోదులో అలసత్వం వహించరాదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆధార్ నమోదుకు అవసరమైన జనన ధ్రువపత్రాలను ఆసుపత్రుల్లోనే ప్రసవం అనంతరం అందించాలన్నారు. అలాగే జిల్లాలో ప్రజల నుంచి వచ్చే స్పందన వినతులకు సకాలంలో పరిష్కారం చూపాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందనలో 147 విజ్ఞప్తులు అందాయన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కెయస్.విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

XV JUDGE
IN THE RENT COURT AT CHENNAI
E.P. NO.1035 OF 2022
in
RLTOP NO.373 OF 2020

Mr. K. M. Hussain Ahamed, Son of Mr. K.Y. F.M. Ameen, Rep.by his Power of Attorney Mr. K.Y.F.M. Ameen, Son of Fackeer Mohamed, **... Petitioner/Applicant/DH**

VS

Mrs. Prabha K. Jain (Deceased) wife of late Kirthi Kumar P. Jain, & 4 Others
... Respondents/JD

To
Mrs. Anu Jain, wife of Lokesh Jain, 10-12-7/31, Flat No.3/4, Moon Castle, Rednam Gardens, Vishakhapatnam (Urban), Vishakapatnam, Maharanipeta, Andhra Pradesh - 530002. **(5th Respondent)**
Sir,
Take notice that the above matter the Learned XV Judge, Small Causes Court, Chennaihas ordered notice to you returnable by **19.06.2023**. Please be present in the said Hon'ble Court on the said date at **10.30 A.M**. by self or pleader. In absence the matter would be called and heard exparte.

Yours Truly,
(M. KAMALAKANNAN)
Counsel for Petitioner

మెడికల్ షాపులు, ఆసుపత్రులు, చిన్న దుకాణాలపై..

అడ్వర్‌టైజ్‌మెంట్ ట్యాక్స్ రద్దు చేయండి

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న గంగారావు

సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మెడికల్ షాపులు, ఆసుపత్రులు, చిన్న షాపులపై అడ్వర్‌టైజ్‌మెంట్ ట్యాక్స్‌ను రద్దు చేయాలని, ఈ ట్యాక్స్ వసూళ్లపై శ్వేతపత్రం విడుదల చేయాలని సిపిఎం ఫ్లోర్ లీడర్, 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జివిఎంసిలో జరిగిన స్పందనలో కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ షాపులు, హాస్పటల్స్, చిన్నచిన్న కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌పై జివిఎంసి భారీగా అడ్వర్‌టైజ్‌మెంట్ ట్యాక్స్ విధించిందన్నారు. తక్షణం ఆ సంస్థలపై ఈ ట్యాక్స్‌ను ఉపసంహరించాలన్నారు. 'గ్లోసైన్' బోర్డుల పేర పైన పేర్కొన్న వాటిపై వేలాది రూపాయల అడ్వర్‌టైజ్‌మెంట్ ట్యాక్స్‌ను జివిఎంసి విధించడాన్ని తమ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. మున్సిపల్ చట్టం 1955 సెక్షన్ 420, సెక్షన్ 421 నిబంధనలకు విరుద్ధంగా అత్యవసర సర్వీసుల మీద కూడా అడ్వర్‌టైజ్‌మెంట్ ట్యాక్స్‌లు విధించడం దారుణమన్నారు. ఇప్పటికే చిన్న చిన్న ఎస్టాబ్లిష్‌మెంట్స్, అత్యవసర సర్వీసులు అందించే సంస్థలపై భారీగా ఆస్తి పన్నును జివిఎంసి విధించిందని తెలిపారు. వాటర్ ఛార్జీలు పెంచటంతోపాటు ట్రేడ్ లైసెన్స్‌ను రెండు రెట్లు పెంచిందన్నారు. ఇటీవల చెత్తపై యూజర్ ఛార్జీల పేర భారీగా జివిఎంసి వసూళ్లకు పాల్పడుతోందన్నారు. ఇన్ని భారాలతోపాటు తాజాగా అడ్వర్‌టైజ్‌మెంట్ ట్యాక్స్ విధింపు సరైంది కాదన్నారు. జివిఎంసి పరిధిలో ఈ ట్యాక్స్ విధించడంలోనూ, వసూళ్లలోనూ భారీ అక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. పెద్దపెద్ద ఏజెన్సీలు పెట్టిన అనేక బోర్డులకు అడ్వర్‌మెంట్ ట్యాక్స్‌లు లేవన్నారు. పలు అడ్వర్‌టైజ్‌మెంట్ ఏజెన్సీలు పన్ను చెల్లించకుండా ఎగ్గొడుతున్నాయని తెలిపారు. కోట్లాది రూపాయాల బకాయిలు పేరుకుపోయాయన్నారు. చాలా ఏజెన్సీ బోర్డులకు నిబంధనం ప్రకారం పన్ను విధించటంలేదన్నారు. దీంతో కోట్ల రూపాయల ఆదాయాన్ని జివిఎంసి కోల్పోతోందన్నారు. ఈ అక్రమాలపై ఎలాంటి ఆడిట్ కూడా జరపడం లేదన్నారు. ఇప్పటికైనా చర్యలు చేపట్టాలన్నారు.

జివిఎంసి స్పందనకు 56 వినతులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి 56 ఫిర్యాదులు వచ్చాయన్నారు.

ట్రాఫిక్ సిబ్బందికి మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : శ్రీ సాయి సంస్థాన్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్‌కె బీచ్ వద్ద ట్రాఫిక్ సిబ్బందికి సోమవారం మజ్జిగ, అరటి పండ్లు, ప్రసాదం అందించారు. ముఖ్య అతిథిగా నగర పోలీసు కమిషనర్ డాక్టర్ సిఎం.త్రివిక్రమవర్మ హాజరయ్యారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు ఆర్‌వి.రెడ్డి, డిసిపి జి.నాగన్న, ట్రాఫిక్ ఎడిసిపి షేక్. అరిపుళ్ళ పాల్గొన్నారు. తొమ్మిది సంవత్సరాలుగా శ్రీ సాయి సంస్థాన్ ఛారిటబుల్ ట్రస్ట్ నగర పరిధిలో విశిష్ట సేవలందిస్తున్న విషయం తెలిసిందే.

మాజీ ఉపరాష్ట్రపతికి ఘన స్వాగతం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు సోమవారం విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ అతిథి గృహానికి చేరుకున్నారు. ఆయనకు పోర్ట్ ఛైర్మన్ టికె.రామచంద్రన్, డిప్యూటీ ఛైర్మన్ దుర్గేష్ కుమార్ దూబె, సెక్రటరీ వేణుగోపాల్ ఘన స్వాగతం పలికారు.

మహారాజశ్రీ కొత్తవలస జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో
O.S.No.178/2022

Between:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తవలస .....వాది
And :
సామాల బాబురావు .....ప్రతివాది.
To,
సామాల బాబురావు S/o మత్స్యలింగం, డోర్ నెం.6-86/14. వీధి నెం: 5, కృష్ణాపురము, పెందుర్తి మండలం, వేపగుంట పోస్టు, విశాఖపట్నం జిల్లా.

వాది బ్యాంకు దావా పరిహారం నిమిత్తం (ప్లెయింటు కాపీ జతపరచడమైనది) మీ మీద పైన వివరించిన వ్యాజ్యము వారి తెప్పించినందువల్ల దావాకు ప్రత్యుత్తరము చెప్పుటకు **2023వ సం॥ మే నెల 1వ తారీఖున పగలు 10-30 గంటల**కు స్వతహాగా లేక సరిఅయిన భోగట్టా యివ్వబడిన వకీలుగారి ద్వారా గాని లేక సరి అయిన ఏజెంటు మూలముగా ఈ కోర్టులో హాజరయ్యేటట్లు యిందు వల్ల మీకు ఆజ్ఞాపించడమైనది. మీ ప్రతిపాదమునకు ఆధారముగా వుద్దేశించి యుండే దస్తావేజులన్నిటినీ నీ యొక్క స్టేట్‌మెంటుతో సహా 30రోజులలోగా హాజరుపర్చుటకు మీకు ఉత్తరువు చేయడమైనది. పైన చెప్పబడిన దినమందు మీరు హాజరు కాకుండా తప్పిన యెడల మీపరోక్ష మందు పై వ్యాజ్యమును విమర్శన చేసి తీర్మానించడవగునని మీకు తెలియచేయడమైనది.

T.V.S.SANYASIRAO
Advocate,
Srungavarapukota
Cell: 7981786697
Dt.17-4-2023
Vizianagaram

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT NARSIPATNAM
O.S.No. 266/2022, O5 R1 $ 5

Between:
Tuluri Padma Devi ... Plaintiff
And:
Vanthala Vijaya Raju ... Defendant

To
Defendant:
Vanthala Vijaya Raju,
S/o. Nookaraju, Field Asst.
J.F.C.M.Court, Paderu (V) *M)
Alluru Seetha Rama Raju Dist.

SUIT SUMMONS

యిందలి ప్రతివాదిపై O.S.No. 266/2022 దావా పరిహారం నిమిత్తం శ్రీ కోర్టు వారు ఆదేశము ప్రకారము మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ప్రకటనద్వారా మీకు సమన్లు పంపడమైనది. సదరు విషయంలో మీకు ఎట్టి ఆక్షేపణలయున్నను **తే: 03-05-2023ది ఉదయం 10-30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగాని, అడ్వకేటు ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలియపర్చవలెను. లేనిచో మీ పై పరోక్షమున తీర్మానము చేయుదురు.

HG Dt : 03-05-2023

RUTHALA APPARAO
Advocate,
Narsipatnam-531116
Cell : 9849830515
Narsipatnam
Dt.17-4-2023

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, AT: VISAKHAPATNAM
S.O.P. 11/2023

Between :
Sri Bandaru Appala Raju,
S/o. Late Anjaneyulu,
R/at D.No.3-185/3,
Mutyamamba Colony, Vepagunta,
Near Govt. High School, Pendurthy,
Visakhapatnam ...Petitioner
And:
Nil ... Respondent

PUBLIC NOTICE

The public in general are hereby informed that the above named petitioner filed the above petition to issue Succession Certificate in favour of the petitioner enabling him to transfer the schedule mentioned items 1) Bonds of SBI Mutual Funds total worth of Rs.5,32,775-11ps only, 2) Sum amount of Rs.13,594/- laid in A/c No. 52038148325, State Bank of India, (SBH) M.V.P.Colony Branch, Visakha patnam and 3) Sum amount of Rs. 63,096/- laid in A/c No. 52025904111, State Bank of India (SBH) claim amount in his name, which stands in the name of the deceased Bandaru Anjaneyulu who died on 10-05-2021. **The above matter stands posted to 10-05-2023.**

Therefore the public in general are hereby informed that if anyone having objections with relavent documents if any in the above matter, please appear before Hon'ble Principal Senior Civil Judge Court, at Visakhapatnam on **10-05-2023** at **10:30 A.M** either in person or through an Advocate failing which the hearing will take place in their absence and the Hon'ble Court will proceed further in accordance with law in the said matter.

(By Order of the Hon'ble Court)
K.V.V. LAW FIRM
(K.V. VISWANATH & Co.) Advocates,
Lalitha Colony, Dabagardens,
Visakhapatnam, Cell: 9866669616.

మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No.19/2021 in O.S. 73/2015

బిట్వీన్:
ఆళ్ళ జగన్నాధరావు ... D.H.R.
అండ్:
ఆళ్ళ మోహన్ ... J.D.R.

వేలం ప్రకటన

ఈ దిగువ వివరించిన షెడ్యూలు ఆస్థిని శ్రీ కోర్టు వారు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం **తే: 4-5-2023దిని ఉదయం 10-30 ని॥ల** నుండి పై కోర్టు నందు వేలం వేయుదురు. కావలసిన వారు పై తేదీన పై కోర్టు నందు జరుగు వేలంపాట నందు కోర్టు షరతులకు లోబడి పాడుకోవలసిందిగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

Visakhapatnam District, Anakapalli Mandal, Kunchangi Village, House Site Covered by S.No. 329 situated in planned layout bearing no. 124 (Phase-II) in an extent about 100 Sq. Yds Measuring on East : 45 Feet, South : 20 Feet, West : 45 Feet, North : 20 Feet with standing teak plants and bounded by
East : Plot No. 123
West : Plot No. 125
North : Plot No. 145
South : 24 feet width Road
D.H.R Value : Not given
Market Value : 1,20,000/-
Amena Value : 2,50,000/-

రాపేటి గోవిందరాజు
అడ్వకేట్, అనకాపల్లి
సెల్ : 9247236244

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT NARSIPATNAM
E.P.No. 15/2021 in O.S.No.75/2016

Between:
Lanka Venkata Sridhar ... D.Hr
And:
1.Gavireddy Appala Naidu,
2. Gavireddy Sanyasi Naidu,
... JDRS

NOTICE

To
1.Gavireddy Appala Naidu,
S/o. Rajulu, Hindu, aged 60 years, R/o. Sriram Nagar Colony, Peda boddepali Village, Narsipatnam Mandal in Ankapalli District
2. Gavireddy Sanyasi Naidu,
S/o. Appala Naidu, Hindu, aged 60 years, R/o. Sriram Nagar Colony, Pedaboddepali Village, Narsipatnam Mandal in Anakaplli District.

"Please take notice that the above named DHR has instituted the above E.P. against you for sale of the EP Schedule Property and costs and the same stands posted to **18-04-2023** at 10-30 A.M. for your appearance on that day. You are personally or through advcoate should attend before the Hon'ble Senior Civil Judge Court of Narsipatnam at **10-30 A.M.** failing which the matter will be heard and determined in your absence exparte as per law and issued sale, we have already issured rule-66 notice several times".

Sri C.G.PRASAD
Advocate (E.No. 833/1988)
Near Turaka badi,Narsipatnam.
Cell : 9885962725

ల్యాండ్ పూలింగ్ అక్రమార్కులపై చర్యకు ఫిర్యాదు

ప్రజాశక్తి-పద్మనాభం : ల్యాండ్ పూలింగ్ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని, విచారణ అధికారులను మార్చాలని కోరుతూ విశాఖ జిల్లా కలెక్టర్‌కు సోమవారం స్పందనలో పద్మనాభం మండలం తునివలస, సర్వాపురం, కొవ్వాడ, నారాయణపురం, అలమండ, గంధవరం, అనంతవరం గ్రామాలకు చెందిన చిన్న, సన్నకారు రైతులు ఫిర్యాదు చేశారు. సుమారు 50 సంవత్సరాలుగా ఆ భూములపై ఆధారపడి బతుకుతున్నామని, 2020లో జగనన్న కాలనీల కరోనా ల్యాండ్ పూలింగ్ చేపట్టి తమ భూములను తీసుకున్నారని తెలిపారు. అప్పటిలో రైతులను సమావేశపర్చి డి-ఫారం పట్టాలున్న వారికి ఎకరానికి 900 గజాలు, అక్రమణదారులకు 450 గజాల భూమిని ఇస్తామని చెప్పారని వివరించారు. ఆ మాటలు నమ్మి తామంతా అంగీకరించామని తెలిపారు. అప్పటి అధికారి బదిలీ కావడంతో విఆర్‌ఒ, సచివాలయ సర్వేయర్ వారికి నచ్చిన వారి పేరున మార్పులు చేసి తమకు అన్యాయం చేశారని వివరించారు. స్థానిక రాజకీయ నాయకుల అండదండలతో విఆర్‌ఒ, సర్వేయర్లు తమ భూములకు తప్పుడు కొలతలు వేసి తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. తమ భూములకు అనుకొని ఉన్న గంధవరం ప్రస్తుత సర్పంచ్, వారి కుటుంబ సభ్యులకు విలువైన లే-అవుట్‌గా ఉన్న తునివలసలో రోడ్డు పక్కన స్థలం కేటాయించారని పేర్కొన్నారు. గంధవరం రెవెన్యూ భూములు కోల్పోయి మిగతా రైతులందరికీ డి-పట్టా ఉన్న అక్యూపేషన్ కింద గ్రామానికి దూరంగా రెడ్డిపల్లి లే-అవుట్‌లో కేటాయించారని తెలిపారు. అనంతవరం గ్రామ సర్పంచ్‌గా ఉన్న గోరిపాటి వెంకటలక్ష్మికి గంధవరం రెవెన్యూలో 260 సర్వే నెంబరులో భూమి లేకపోయినా 742 గజాలను రెడ్డిపల్లి లే-అవుట్‌లో ఇచ్చారని ఆరోపించారు. అప్పటి నుంచి అధికారులను మార్చకపోవడంతో వారికి అనుకూలంగా అన్ని ఏర్పాట్లు చేసుకున్నారని వివరించారు. దీనిపై తగు న్యాయం చేయాలని కోరారు.

భూ సమస్యపై కలెక్టర్‌కు వివరిస్తున్న మాజీ ఎంపిపి గోపీబాబు

డి-ఫారం పట్టాలున్నాయని తహశీల్దార్‌కు వినతి

తమకు డి-ఫారం పట్టాలున్నాయని పద్మనాభం తహశీల్దార్ తోట శ్రీవల్లికి కొవ్వాడకు చెందిన 12 మంది రైతులు సోమవారం స్పందనలో ఫిర్యాదుచేశారు. గంధవరం గ్రామ రెవెన్యూలో లేని సర్వే నెంబర్లు వేసి కొవ్వాడకు చెందిన రైతులకు 1985 మే 15న పట్టాలిచ్చారని తెలిపారు. ప్రస్తుత అధికారులు వాటిని పరిగణలోకి తీసుకోకుండా ఆక్రమణదారులుగా గుర్తించారని, జగనన్న లే-అవుట్లకు తమ భూమిని తీసుకొని 200 గజాలు ఇవ్వడానికి ఏర్పాట్లుచేశారని వివరించారు. డి-ఫారం పట్టాలున్న తమకు అలా కేటాయించడం ఏమిటని అధికారులను ప్రశ్నిస్తే 2022 సెప్టెంబర్ నెలలో అక్రమణదారులుగా గుర్తించి ఎల్‌పిసిలు ఇచ్చారని తెలిపారు. దీనిపై 2022 అక్టోబర్‌లో స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. దీనిపై ఆర్‌డిఒ విచారణ జరిపి, తమ వద్ద ఉన్న పట్టాలతో వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారని వివరించారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

నేరాలు ఘోరాలు

భారీ చోరీ

- 39 తులాల బంగారం, రెండు కిలోల వెండి అపహరణ

ప్రజాశక్తి -కంచరపాలెం : మురళీనగర్ పట్టాభిరెడ్డి గార్డెన్స్‌లో భారీ చోరీ జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఘటనకు సంబంధించి కంచరపాలెం క్రైం పోలీసుల కథనం ప్రకారం... విశ్రాంత ఉద్యోగి పైలా త్రినాథ మూర్తి పట్టాభిరెడ్డిగార్డెన్స్‌లో నివాసముంటున్నారు. ఈ నెల 11న హైదరాబాద్‌లో ఉంటున్న పెద్ద కుమారుని వద్దకు వెళ్లాడు. ఇంట్లో ఎవరూ లేని విషయాన్ని గమనించిన దొంగలు వెనుక నుంచి కిటికీ తెరిచి చోరీకి పాల్పడ్డారు. ఈ నెల 15వ తేదీన సమీపంలోనే ఉంటున్న త్రినాథమూర్తి రెండవ కోడలు ఇంటిని శుభ్రపరిచేందుకు వచ్చారు. ఇంట్లో సామాన్లు చిందరవందరగా పడి ఇంటి వెనుక కిటికీ గ్రిల్ తొలగించి ఉండటంతో దొంగతనం జరిగినట్లు గుర్తించి త్రినాథమూర్తికి సమాచారమందించారు. దీంతో త్రినాథమూర్తి వెంటనే విశాఖ వచ్చి కంచరపాలెం క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బీరువాలో భద్రపరచిన 39 తులాల బంగారం, రెండు కిలోల వెండి, రూ.50 వేలు అపహరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు క్లూస్ టీమ్‌తో తనిఖీ నిర్వహించి దర్యాప్తు చేపట్టారు.

పలు చోరీ కేసుల్లో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి సబ్ డివిజన్ పరిధిలో వివిధ చోరీ కేసుల్లో నిందితుడు నూకరాజును అరెస్ట్ చేయడంతోపాటు నిందితుడి నుంచి 17.75 తులాల బంగారం వస్తువులు, 115 తులాల వెండి వస్తువులు, రూ.మూడు లక్షల 61 వేల ఎనిమిది వందల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌పి కె.వి. మురళీకృష్ణ వెల్లడించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జిల్లాలో దొంగతనాలపై ఆరా తీశామన్నారు. తన ఆదేశాల మేరకు అదనపు ఎస్‌పిలు సత్యనారాయణ క్రైమ్, బి విజయభాస్కర్ పరిపాలన, అనకాపల్లి ఇన్‌ఛార్జి డిఎస్‌పి ఎం.ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసు బృందాలుగా ఏర్పడి వివిధ ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారన్నారు. ఇందులో భాగంగా సోమవారం కె.కోటపాడు మండలం మేడిచర్ల జంక్షన్ వద్ద ముందస్తు సమాచారంతో కె.కోటపాడు సిఐ ఎస్ తాతారావు, ఎస్‌ఐ రాజాన ధనుంజయ్ సిబ్బందితో సోదాలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా తిరుగుతున్న చోడవరం మండలం లక్ష్మీపురానికి చెందిన పిల్లి నూకరాజున్ను చేసి ఆరా తీయగా పలు దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించాడన్నారు. అనకాపల్లి సబ్ డివిజన్ పరిధిలోని కె.కోటపాడు, అనకాపల్లి రూరల్, చోడవరం, చీడికాడ, బుచ్చయ్యపేట, వి మాడుగుల మండలాల పోలీస్‌స్టేషన్ల పరిధిలో తొమ్మిది ఇంటి దొంగతనాలు చేసినట్లు నూకరాజు అంగీకరించాడన్నారు నిందితుని నుంచి చోరీ సొత్తును రికవరీ చేసి, అరెస్ట్ చేశామన్నారు. నిందితున్ని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన కె.కోటపాడు సిఐ ఎస్. తాతారావు, ఎస్‌ఐలు ధనుంజయ్, బి రామకృష్ణ, పిసిలు పాలవెల్లి సాయిబాబా, లీలాప్రసాద్, హోంగార్డ్ పైడపునాయుడులను ఎస్‌పి మురళీకృష్ణ అభినందించి నగదు పురస్కారాలను అందజేశారు.

స్పందనకు 4 అర్జీలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి ఒకటో జోన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనకు 4అర్జీలు అందినట్లు జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము తెలిపారు. పట్టణ ప్రణాళికా విభాగం, రెవెన్యూ విభాగాలకు సంబంధించి చెరొక అర్జీ, ఇంజినీరింగ్ విభాగానికి 2 అర్జీలు అందాయని పేర్కొన్నారు.

రూపేష్ యాత్ర స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి- భీమునిపట్నం : సేవ్ నేషన్, సేవ్ యూత్, సేవ్ ఎర్త్ పేరిట యువతను చైతన్య పరిచేందుకు గుజరాత్‌కు చెందిన అథ్లెటిక్ క్రీడాకారుడు రూపేష్ మక్కు వానా పరుగు యాత్ర చేపట్టినట్లు భారత స్వాభిమాన్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు, భీమిలి మండలం తాటితూరు జెడ్‌పి హైస్కూల్ హిందీ ఉపాధ్యాయులు టివిఎస్‌వి ప్రసాదరావు తెలిపారు. భీమిలి చేరుకున్న పరుగు యాత్రకు ఆయన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో యువత స్ఫూర్తి వంత మైన పాత్ర పోషించాలని కోరారు. రూపేష్ మాట్లాడుతూ, యువత చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఢిల్లీలో 56రోజుల క్రితం ప్రారంభించిన ఈ యాత్ర మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్ మీదుగా తిరిగి ఢిల్లీ చేరుకునేలా 99రోజుల పాటు 6వేల కిలోమీటర్లు యాత్ర కొనసాగుతుందని తెలిపారు.

చందనోత్సవంలో బాలలకు ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి-సింహాచలం: చందనోత్సవానికి కుటుంబ సభ్యులతోపాటు వచ్చే చిన్న పిల్లలకు చేసిన ఏర్పాట్లపై కొండపైన ఆనంద నిలయంలో దేవాదాయ శాఖ అధికారులు, చైల్డ్ లైన్ ప్రతినిధులు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ కేసల అప్పారావు, సభ్యులు సీతారాం మాట్లాడుతూ, ఐదు కేంద్రాల్లో చైల్డ్ హెల్ప్ లైన్లను ఏర్పాటు చేయాలని, చిన్నారులకు అవసరమైన పాలు బిస్కెట్లను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎన్.ఆనంద్‌కుమార్, డేవిడ్‌రాజు, ఎంఆర్‌ఎల్ రాధ, సూర్యనారాయణ, విజయలక్ష్మి తదితరులు చర్చల్లో పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యపై ఆర్‌డిఒ పరిశీలన

ఆర్‌డిఒకు సమస్యను వివరిస్తున్న కోరాడ రాజబాబు

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం వేములవలస కూడలిలో నేషనల్ హైవే నిర్మించిన రోడ్డు, వంఎతన వల్ల స్థానికంగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం ఆర్‌డిఒ భాస్కర్‌రెడ్డి పరిశీలించారు. ట్రాఫిక్ నివారణ చర్యలు, వ్యాపారస్తుల సమస్యలపై తహశీల్దార్ రామారావు, స్థానిక నాయకులు కోరాడ రాజబాబుతో పాటు పలు సంఘ నాయకులతో చర్చించారు. త్వరలో సరైన మార్గాలతో ట్రాఫిక్ సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. చిరు వ్యాపారులు వ్యాపారాలను కొనసాగించుకోవడానికి వీలుగా కూడలిలో స్థలా కేటాయించాలని, రోడ్డుకిరువైపులా సిమెంట్ కాలువలు ఏర్పాటుచేయాలని, సర్వీస్ రోడ్డును వెల్లంకి వరకు కలపాలని, రోలింగ్ బస్సు కాంప్లెక్స్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో సంఘం నాయకులు, వ్యాపారస్తులు, చిరు వర్తకులు పాల్గొన్నారు.

చేనేత ఐక్య వేదిక సభ్యుల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి -తగరపువలస : జిల్లా చేనేత ఐక్య వేదిక సభ్యుల ఆత్మీయ కలయిక సోమవారం విశాఖ నగరంలో జరిగింది. ఈ సదస్సునుద్దేశించి సంఘం అధ్యక్షులు గిడుతూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, చేనేత కార్మికులకు 45 ఏళ్లకే పింఛను ఇవ్వాలని కోరారు. ప్రధాన కార్యదర్శి టి.అప్పారావు, ఉపాధ్యక్షులు జి.గంగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, పెంటపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్.అంబేద్కర్ గురుకులాల్లో ప్రవేశాలు

ప్రజాశక్తి -పిఎం పాలెం : ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో 2023-24 విద్యా సంవత్సరానికి విశాఖపట్నం జిల్లా పరిధిలోని మూడు అనకాపల్లి జిల్లా పరిధిలో గల 8 గురుకులాల్లో 5వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు ఈ నెల 23వ తేదీన పరీక్ష నిర్వహిస్తున్నట్లు రెండు జిల్లాల గురుకులాల సమన్వయకర్త ఎస్.రూపావతి తెలిపారు. ఈ రెండు జిల్లాల్లో 5వ తరగతిలో 880 సీట్లు కోసం 3496 మంది, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంకు 880 సీట్ల కోసం 1969 విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం ఈ నెల 23వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఐదో తరగతిలో ప్రవేశాల కోసం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం కోసం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. ప్రశ్నాపత్రం ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుందని తెలిపారు. ఐదో తరగతి ప్రవేశపరీక్షకు 50 మార్కులకుగాను నాలుగో తరగతి సిలబస్ నుంచి తెలుగు, ఆంగ్లం, గణితం, ఈవిఎస్ నుంచి ప్రశ్నలు, ఇంటర్మీడియట్ ప్రవేశపరీక్షకు 10వ తరగతి స్థాయిలో గణితం, ఫిజికల్ సైన్స్, బయాలజీ, సామాజిక అధ్యయనాలు, ఆంగ్లం, లాజికల్ రీజనింగ్ నుంచి 100 మార్కులకు ప్రశ్నాపత్రం ఉంటుందని తెలిపారు. పరీక్ష ఒఎంఆర్ షీట్ విధానంలో తెలుగు, ఆంగ్ల మాధ్యమంలో ఉంటుందని వివరించారు. 5వ తరగతి విద్యార్థులు http://apgpcet.apcfss.in వెబ్ సైట్ ద్వారా, ఇంటర్ విద్యార్థులు http://apgpcet.apcfss.in/Inter వెబ్‌సైట్ ద్వారా హాల్ టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకొని కేటాయించిన పరీక్ష కేంద్రానికి హాజరు కావాలని సూచించారు. హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేయడంలో ఇబ్బందులు ఎదురైతే ఆన్‌లైన్ అప్లికేషన్‌లో పొందుపరచిన పరీక్షా కేంద్రానికి ముందుగా వెళ్లి నామినల్ రోల్స్‌లో వారి యొక్క పేర్లను సరిచూసుకొని పరీక్షకు హాజరుకావాలని సూచించారు. విద్యార్థులు హాల్ టికెట్‌తో పాటు ఆధార్‌కార్డు, బ్లూ లేదా బ్లాకు బాల్ పాయింట్ పెన్ తీసుకురావాలని తెలిపారు. పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 0891-2799641, 7207000723 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

బాలికలకు సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం చిప్పాడ, దివీస్ ఆధ్వర్యాన 190 మంది బాలికలకు సోమవారం సైకిళ్ల పంపిణీ చేశారు. చిప్పాడ, అన్నవరం, పెద నాగమయ్యపాలెం, మూలకుద్దు, తూడెం పంచాయతీలకు చెందిన 190మంది బాలికలకు రూ.12 లక్షల 79వేల విలువైన సైకిళ్లను సంస్థ డైరెక్టర్ మధుసూదనరావు సంస్థ ప్రధాన కార్యాలయం వద్ద అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలికల విద్యను ప్రోత్సహించడం, లింగ వివక్షను అరికట్టాలన్న ప్రధానోద్దేశంతో ఈ తరహా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. బాలికల విద్య ఆవశ్యకతపై ఏర్పాటుచేసిన సంతకాల మద్దతు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రధాన కార్యాలయం నుంచి చిప్పాడ సత్తెమ్మ తల్లి గుడి వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు దేవేంద్రరావు, రమణ, జనరల్ మేనేజర్లు ఎంఎస్ఎన్.రావు, వైఎస్.కోటేశ్వరరావు, ఇ.రామకృష్ణ, డిజిఎం బాలాజీ, భద్రతా విభాగం అధికారి చంద్రశేఖర్, సిఎస్ఆర్ అధికారి నాగరాజు, సురేష్ పాల్గొన్నారు.

సంస్థ అందజేసిన సైకిళ్లతో బాలికలు

మా సమస్యలను పరిష్కరించరూ..

ప్రజాశక్తి -యంత్రాంగం

కంచరపాలెం : జివిఎంసి పారిశుధ్య విభాగం క్లాప్ వాహన డ్రైవర్లు సోమవారం జివిఎంసి 53వ వార్డు పరిధి ఆంధ్రకేసరి నగర్ శ్మశాన వాటిక వద్ద నిరసన తెలిపారు. కనీస వేతనం రూ.18,500 ఇవ్వాలని డిమాండ్‌చేశారు. 2021లో విధుల్లోకి తీసుకున్నప్పుడు భవిష్యత్తులో రూ.18,500 చెల్లిస్తామని జివిఎంసి అధికారులు హామీ ఇచ్చారని, ఏళ్లు గడుస్తున్నా తమకు రూ.11 వేలు మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇఎస్‌ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. జివిఎంసి అధికారులు స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

మధురవాడ : క్లాప్ వాహన డ్రైవర్లకు రూ.26 వేలు వేతనం ఇవ్వాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జోన్-2 పరిధిలోని ద్రోణంరాజు కల్యాణ మండపం వద్ద క్లాప్ డ్రైవర్లు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు మధురవాడ జోన్ ఉపాధ్యక్షులు డి.అప్పలరాజు మాట్లాడుతూ, తడి, పొడి చెత్తను సేకరించే క్లీన్ ఆంధ్రప్రదేశ్ వాహనాల డ్రైవర్లు అతి తక్కువ వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా వాయిదాలు వేస్తూ వస్తున్నారని తెలిపారు. డ్రైవర్ల పట్ల బెదిరింపులు, వేధింపులు ఎక్కువవుతున్నాయని, చెప్పినట్లు పనిచేయడం లేదనే నెపంతో సోమవారం కొందరిని విధుల్లోకి తీసుకోకుండా నిలిపివేయడం అన్యాయమని పేర్కొన్నారు. కార్మికుల జీతాల నుంచి పిఎఫ్, ఇఎస్‌ఐని కాంట్రాక్టర్ కోత పెడుతూ ఆయా సంస్థలకు జమ చేయడంలేదని తెలిపారు. దీనిపై కాంట్రాక్టర్‌ను జివిఎంసి ప్రశ్నించకపోవడం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, మున్సిపల్ శాఖ బాధ్యత తీసకొని యూనియన్ నాయకులతో చర్చించి క్లాప్ వాహనాల డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కంచరపాలెం ప్రాంతంలో నిరసన తెలుపుతున్న క్లాప్ వాహన డ్రైవర్లు

వార్షికోత్సవంలో పాల్గొన్న కెకె.రాజు, సంస్థ సిబ్బంది

సిరి వెంకటేశ్వర డెవలపర్స్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-సీతమ్మధార : సిరి వెంకటేశ్వర డెవలపర్స్ సంస్థ సీతమ్మధార కార్పొరేట్ బ్రాంచ్ ప్రారంభించి ఏడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కెకె.రాజు ఆధ్వర్యాన కార్యాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం కేక్ కట్ చేసి పలువురికి అందజేశారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, తమ సంస్థ స్థాపించిన 16 సంవత్సరాలలో ఇప్పటి వరకు 20 వెంచర్లు వేసినట్లు తెలిపారు. ఆనందపురం, తగరపువలస, దాకమర్రి, భీమిలి, కొత్తవలస, పరవాడ, సబ్బవరం, అచ్యుతాపురంలో లే-అవుట్లు వేసినట్లు చెప్పారు. కస్టమర్ల అభిరుచికి అనుగుణంగా అత్యాధునిక సదుపాయాలతో అభివృద్ధి చేశామని తెలిపారు. ఇంతటి విజయానికి సహకరిస్తున్న కస్టమర్లకు, మార్కెటింగ్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసు, జగన్నాథం, స్వామి, నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులకు బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి -తగరపువలస : చిట్టివలస జ్యూట్ మిల్లు యాజమాన్యం పూర్తిగా బకాయిలు చెల్లించాలని పలు కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. జ్యూట్ మిల్లు మెయిన్ గేట్ వద్ద సోమవారం జరిగిన సమావేశంలో జ్యూట్ మిల్లు కాంగ్రెస్ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దల్లి అప్పలరెడ్డి మాట్లాడుతూ, కార్మికుల బకాయిలు తీర్చకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని యాజమాన్యాన్ని హెచ్చరించారు. చిట్టివలస లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొండపు ఈశ్వరరావు మాట్లాడుతూ, మార్చి 31నాటికి బకాయిలను చెల్లిస్తామని యాజమాన్యం మాట ఇచ్చి తప్పిందని విమర్శించారు. టిఎన్‌టియుసి నాయకులు ఎంవి.గురుమూర్తి మాట్లాడుతూ, యాజమాన్యం ఆస్తులు అమ్ముకుంటుందని, కార్మికుల బకాయిలు చెల్లించేందుకు మాత్రం ఎందుకు వెనుకడుగు వేస్తోందని ప్రశ్నించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ కార్మిక సంఘం ప్రతినిధులు ఎం.ఆదినారాయణరెడ్డి, ఎస్.ఈశ్వరరావు, సిహెచ్.ఆదిరెడ్డి, చిట్టివలస లేబర్ యూనియన్ నాయకులు సిహెచ్ రాంపైడి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - ఆరిలోవ : మహాత్మాగాంధీ కేన్సర్ ఆసుపత్రి అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సహకారంతో సేవా స్ఫూర్తి అసోసియేషన్ ఆధ్వర్యాన సోమవారం ఆరిలోవ నవజీవన్ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 186 మంది మహిళలకు రొమ్ము, గర్భాశయ, ఇతర కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలతో పాటు దీర్ఘకాలిక వ్యాధులకు ఉచితంగా తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ కేన్సర్ ఆసుపత్రి ఏరియా మేనేజర్ దినేష్, గైనకాలజిస్ట్ డాక్టర్ సుభద్ర, డాక్టర్ బాంటీన, సేవాస్ఫూర్తి అసోసియేషన్ అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు పాల్గొన్నారు.

20 నుంచి రామానుజ తిరునక్షత్ర పూజలు

ప్రజాశక్తి-సింహాచలం : సింహాచల దేవస్థానం కొండపైన ఈ నెల 20 నుంచి 25వ తేదీ వరకు శ్రీ భగవత్ రామానుజుల తిరు నక్షత్ర పూజలు జరుపనున్నారు. ఈ సందర్భంగా ఆ రోజుల్లో జరిగే అన్ని అర్జిత సేవలను రద్దు చేస్తున్నట్లు ఆలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజుల్లో సాయంత్రం 7 గంటల వరకే స్వామివారి దర్శనం ఉంటుందని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఎంవీవీ, జీవీ

ప్రజాశక్తి-సీతమ్మధార : తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో జగన్మోహన్‌రెడ్డిని విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, గోపాలపురం నియోజకవర్గ పరిశీలకులు గన్నమనేని వెంకటేశ్వరరావు (జీవీ) మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

బిఎన్‌ఆర్‌లో పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు శిక్షణ

పోస్టర్‌ను విడుదలచేస్తున్న బిఎన్‌ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు

ప్రజాశక్తి -కంచరపాలెం : కంచరపాలెంలోని బిఎన్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యాన పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు కోచింగ్ ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మే 10వ తేదీన జరగబోయే ప్రవేశ పరీక్షకు సంబంధించి కంచరపాలెంలోని బిఎన్‌ఆర్ భవనంలో ఈ నెల 19వ తేదీ నుంచి శిక్షణ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఉత్తమ ఉపాధ్యాయులతో కోచింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగపరుచుకొని పాలిసెట్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించాలని కోరారు. ప్రస్తుతం ఈ భవనంలో కంప్యూటర్ శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీష్, టైలరింగ్, యోగ, కరాటే, కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జివిఎంసి కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్లు

కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్లు మద్దిల రామలక్ష్మి, మొల్లి హేమలత

ప్రజాశక్తి-యంత్రాంగం

జివిఎంసి నూతన కమిషనర్‌గా నియమితులైన సిఎం.సాయికాంత్ వర్మను పలువురు కార్పొరేటర్లు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

మధురవాడ : జివిఎంసి 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత ప్రధాన కార్యాలయంలో కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వార్డులో ప్రధానంగా ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. వీధిలైట్లు, విద్యుత్ స్తంభాలు, రాజీవ్ గృహకల్ప, జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం కాలనీలలో భూగర్భ డ్రైనేజ్ సమస్య, కొమ్మాది నుంచి మధురవాడ పైవంతెన వరకు గల సర్వీస్ రోడ్డు, డ్రెయినేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం, శ్మశాన వాటికల అభివృద్ధి తదితర సమస్యలపై కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మొల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఆరిలోవ : 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మిరాజశేఖర్ సోమవారం కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వార్డులో మౌలికవసతుల కల్పన, పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు.

సీతమ్మధార : జివిఎంసి నూతన కమిషనర్ సాయికాంత్‌వర్మను 26వ వార్డు కార్పొరేటర్ ముక్కా శ్రావణి, వార్డు టిడిపి అధ్యక్షులు ముక్కా కిషోర్‌కుమార్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. వార్డు అభివృద్ధికి సహకరించాలని కోరారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి -తగరపువలస : చిట్టివలస అగ్నిమాపక శాఖ ఆధ్వర్యాన భీమిలి మండలం మజ్జివలస జెడ్పీ హైస్కూల్‌లో సోమవారం అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ జి.శ్రీనివాసరాజు, హెడ్ కానిస్టేబు ళ్ల జిఎస్‌కె.రెడ్డి, టి.వెంకటరావు, కె.చక్రవర్తి, డ్రైవర్ ఆపరేటర్లు సిహెచ్‌విఆర్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ముగిసిన తిప్పల అరుణ అంత్యక్రియలు

ప్రజాశక్తి- గాజువాక : తిప్పలచిన్న అప్పారావు సతీమణి అరుణ ఆదివారం మృతిచెందడంతో సోమవారం వెంకన్నపాలెంలో అంత్యక్రియలు నిర్వహించారు. గాజువాకలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్పొరేటర్లు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ముందుగా ఆమె పార్థివదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.

ప్రధాన కాలువను శుభ్రపరచండి

ప్రజాశక్తి - ఆరిలోవ : ఆరిలోవ కాలనీ ఎర్ని దుర్గానగర్‌లో గల ప్రధాన కాలువలో పేరుకుపోయిన చెత్తను వారం రోజుల్లోగా శుభ్రం చేయాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్‌వర్మ అధికారులను ఆదేశించారు. జివిఎంసి 13వ వార్డు పరిధి దుర్గానగర్, ఆరిలోవ డంపింగ్‌యార్డులో సోమవారం ఆయన పర్యటించారు. వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత విన్నపం మేరకు ఎర్ని దుర్గానగర్‌లో గల ప్రధాన కాలువను శుభ్రపరచాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వార్డు పరిధిలో ఉన్న సచివాలయాలు, వాటి విధులు, హాజరుపై అధికారులనడిగి తెలుసుకున్నారు. రహదారులను స్వీపింగ్ చేసే విధానం, డోర్ టు డోర్ చెత్త సేకరణ, సేకరించిన చెత్తను వేరు చేసే విధానం, క్లాప్ వాహనాలపై ఆరాతీశారు. అనంతరం ముడసర్లోవ రిజయర్వాయర్ వద్ద గల డంపింగ్ యార్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత, అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, బొడ్డేపల్లి రాము, పర్యవేక్షక ఇంజినీరు శ్యాంసన్‌రాజు, ఎఎంహెచ్‌ఒ డాక్టర్ కిషోర్, కార్యనిర్వాహక ఇంజినీరు వంశీ, మత్స్యరాజు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను ఎంపిపి కె.రాంబాబు కోరారు. పిహెచ్‌సిలో వైద్య సిబ్బందితో సోమవారం ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ, ఆసుపత్రికి సంబంధించి ఎటువంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషిచేస్తానని చెప్పారు. రోగులు ప్రయవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ హాస్పిటల్‌కు వచ్చేలా సేవలందించాలని కోరారు.

పిఎసిఎస్‌ల ప్రైవేటీకరణపై ధర్నా

పిఎసిఎస్‌ల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ, అనకాపల్లి కలెక్టరేట్ల వద్ద సోమవారం ధర్నాలు జరిగాయి. అనంతరం కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించారు. సిఐటియు, సహకార సంఘాల నేతలు మాట్లాడారు.

విశాఖపట్నంలో ధర్నా చేస్తున్న పిఎసిఎస్‌ల ఉద్యోగులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : పిఎసిఎస్‌లలో 50 శాతం వాటాలను ప్రైవేట్ వ్యక్తులకు, కంపెనీలకు ఇస్తూ, రైతు భరోసా కేంద్రాలను పిఎసిఎస్‌ల్లో విలీనం చేస్తూ 1964 సహకార చట్టానికి చేసిన సవరణలను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ (సిఐటియు) విశాఖ జిల్లా అధ్యక్షులు జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆదాయపన్ను, టిడిఎస్ పరిధి నుంచి సహకార సంఘాలను మినహాయించాలన్నారు. సంఘాల నుంచి వసూలు చేసిన టిడిఎస్ మొత్తాలను తిరిగి సహకార సంఘాలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. సహకార శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు 13 సంవత్సరాలుగా ఇవ్వాల్సిన సహకార సంఘాల షేరు ధనంపై 6 శాతం వడ్డీ లేదా డివిడెంట్ చెల్లించాలన్నారు. ధాన్యం సేకరణ పనుల నుంచి సహకార సంఘాలను తప్పించాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా విశాఖపట్నం జిల్లాలో మాత్రమే సిబ్బందికి ఇస్తున్న జీతాలను 'డ్యూ టు' పద్దులలో పెట్టడం సరికాదని, డ్యూ టు పద్దులను వెంటనే రద్దు చేయాలని అన్నారు. జిఒ 36 ప్రకారం జీతాలు చెల్లించాలని, బకాయి జీతాలు వెంటనే ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎల్ఎఆర్.ఆంజనేయులు, టి.సన్యాసిరావు, డి.మృత్యుంజయరావు, సిఐటియు జిల్లా నాయకులు పి.వెంకటరావు పాల్గొన్నారు.

పిఎసిఎస్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

అనకాపల్లి : పిఎసిఎస్ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఆర్ శంకరరావు, జి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం పిఎసిఎస్ ఉద్యోగుల యూనియన్ (సిఐటియు) రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార సంఘాలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమన్నారు. దీనిపై రైతులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన నిర్వహించి పిఎసిఎస్‌లను కాపాడుకుంటామన్నారు. ఇప్పటికే జిల్లాలో మూడు సహకార చక్కెర కర్మాగారాలను రాష్ట్ర ప్రభుత్వం మూతపెట్టిందన్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు పి నాగభూషణం మాట్లాడుతూ 1964 సహకార చట్టానికి కొత్తగా 115 (ఈ) నిబంధన చేర్చి, పిఎసిఎస్‌ల్లో యాభై శాతం భాగస్వామ్యాన్ని ప్రైవేటు వ్యక్తులకు, కంపెనీలకు కల్పించడం సరికాదన్నారు. రైతు భరోసా కేంద్రాలను పిఎసిఎస్‌లో కలుపుతూ చట్ట సవరణ చేయడం ఉద్యోగులకు, రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు.

కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.బాలకృష్ణ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ 1964 సహకార చట్టం ప్రకారం ఆర్‌సిఎస్ ఆదేశాల ప్రకారం 13 ఏళ్లుగా షేరు ధనంపై చెల్లించాల్సిన ఆరు శాతం వడ్డీ లేదా డివిడెంట్‌ను విశాఖ డిసిసిబి తక్షణమే చెల్లించాలన్నారు. అసోసియేట్ ప్రెసిడెంట్ మళ్ల స్వామి మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా 150ఏళ్లుగా సేవలందిస్తున్న పిఎసిఎస్‌లను ఆదాయపన్ను పరిధిలోకి తెచ్చిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదేనని విమర్శించారు. యూనియన్ రాష్ట్ర నాయకులు ఆర్ వెంకటరావు మాట్లాడుతూ పిఎసిఎస్‌లను కంప్యూటరీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం కలెక్టర్ రవి పటాన్‌శెట్టికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘ యూనియన్ కన్వీనర్ లక్ష్మణరావు, జిల్లాలోని పిఎసిఎస్ ల నుంచి 250 మంది సిబ్బంది పాల్గొన్నారు.

తుమ్మపాల సుగర్స్‌ను విక్రయిస్తే ఊరుకోం

జెసి జాహ్నవికి వినతిపత్రం ఇస్తున్న బాలకృష్ణ

ప్రజాశక్తి- అనకాపల్లి : రైతుల మూలధనంతో స్థాపించిన తుమ్మపాల సహకార చక్కెర కర్మాగారాన్ని ప్రభుత్వం లిక్విడేట్ చేసే చర్యలను తక్షణమే మానుకొని పూర్తిస్థాయి ఎండిని నియమించి, ఆధునికీకరణకు చర్యలు చేపట్టాలని ఎపి కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.బాలకృష్ణ కోరారు. ఈ మేరకు సోమవారం ఫ్యాక్టరీ షేర్ హోల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గొర్లి మోది నాయుడు, చెరకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్రీ అప్పారావు సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని.జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తుమ్మపాల వివి రమణ సహకార చక్కర కర్మాగారాన్ని ఆధునికీకరించి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతామని ఎన్నికల్లో ఇచ్చి, ప్రజలను మభ్యపెట్టి గెలిచిన వైసిపి నేతలు, ఇపుడు ప్రైవేటీకరణ చర్యలు తీసుకోవడం భావ్యం కాదన్నారు. వైసిపి ప్రభుత్వం నమ్మక ద్రోహం చేస్తే గతంలో ఇదే పనికి పూనుకున్న వారికి పట్టిన గతే తప్పదని హెచ్చరించారు. తక్షణమే రైతులతో సర్వసభ్య సమావేశం నిర్వహించాలన్నారు.

మురుగు కాలువల పరిశుభ్రానికి చర్యలు

- 'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి -అచ్యుతాపురం : అచ్యుతాపురం జంక్షన్‌లో మురుగుకాలువల అధ్వానస్థితిపై అధికారులు స్పందించారు. 'దుర్గంధపూరితం అచ్యుతాపురం జంక్షన్' శీర్షికతో ప్రజాశక్తిలో సోమవారం ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించి, మురుగుకాలువల పూడికలు తొలగించేందుకు ముందుకొచ్చారు. డ్రైనేజీలో వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగంతా రోడ్డుపైకి చేరడంతో స్థానికులు అవస్థలు పడగా, డ్రైనేజీ శుభ్రపరిచే చర్యలకు పూనుకున్నారు. అయితే మనుషులతో పని అయ్యేటట్లు లేదని మంగళవారం జెసిబి సహాయంతో పూర్తిగా పూడికతీత కార్యక్రమం చేపడతామని పంచాయతీ కార్యదర్శి ఫణీంద్ర తెలిపారు.

సమస్యల పరిష్కారానికి 'రుషిల్' కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి -అచ్యుతాపురం : తమ సమస్యలను పరిష్కరించాలని రుషిల్ డెక్కర్ ప్లైవుడ్ పరిశ్రమ ముఠా కార్మికులు సోమవారం అచ్యుతాపురం జంక్షన్‌లో ఆందోళన చేపట్టారు. జంక్షన్‌లో మానవహారం నిర్మించారు. జంక్షన్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ ధర్నా చేశారు. పరిశ్రమ ఆవరణలో 12 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా, అధికారులు ప్రజాప్రతినిధులు ఎవరు పట్టించుకోకపోవడంపై ఆందోళన వెలిబుచ్చారు. కలెక్టరేట్, కార్మికశాఖ కార్యాలయం, ఎపిఐఐసిజోనల్ కార్యాలయానికి వెళ్లి తమ గోడు విన్నవించుకున్నామని కార్మిక నేతలు వెల్లడించారు. వంద మంది కార్మికులు 12రోజులుగా రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా పట్టించుకోకపోవడంపై రుషిల్ పరిశ్రమ యాజమాన్యానికి, ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 2019లో పరిశ్రమ యాజమాన్యంతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం వేతనాలు అమలు జరపాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ రాము మాట్లాడుతూ రుషిల్ పరిశ్రమ యాజమాన్యం ఎమ్మెల్యే కన్నబాబు రాజుతో కుమ్మక్కై, నిర్వాసితులకు తీరని అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. సిఐటియు మండల కార్యదర్శి కె సోమనాయుడు, ముఠా కార్మికుల ప్రతినిధులు గొర్లి సూరిబాబు, అప్పలనాయుడు, నాగేష్, సత్తిబాబు ముఠా కార్మికులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న 'రుషిల్' కార్మికులు

అసత్య కథనాలపై చర్యలు తీసుకోండి

పట్టణ సిఐ మోహనరావుకు ఫిర్యాదు చేస్తున్న పీలా, టిడిపి నేతలు

ప్రజాశక్తి-అనకాపల్లి : లోకేష్ పాదయాత్రపై అసత్య కథనాలు ప్రచురిస్తున్న సాక్షిపై చర్యలు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్ ముందు ని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో టిడిపి నేతలు నిరసన చేపట్టి, సిఐ దాడి మోహనరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీలా మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పాదయాత్రతో జగన్ రెడ్డి గుండెల్లో రైళు పరిగెడుతున్నాయన్నారు. రాష్ట్రంలో దళితులు, బిసిల మధ్య చిచ్చు పెట్టేందుకు సజ్జల భార్గవరెడ్డి కుట్ర పన్నారన్నారు. దళితుల మనోభావాలతో జగన్ ఆటలాడుకుంటున్నారని ఆరోపించారు. వివేకానంద రెడ్డిని ఎవరు హత్య చేశారో సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రజలకు చెప్పాలన్నారు. తమ ఫిర్యాదుపై సైబర్‌క్రైమ్ పోలీసులతో విచారణ చేపట్టి నిందితులపై కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. పార్టీ నాయకులు సురేంద్ర, సబ్బవరపు గణేష్, పోలవరపు త్రినాథ్, తలారి లక్ష్మి ప్రసాద్, తలారి కాశినాయుడు, ఆళ్ల రామచంద్రరావు, ఆకుల నానాజీ, దళిత సంఘంనేత బెల్లాన శ్రీనివాసరావు, భాను అఖిల్ పాల్గొన్నారు.

వేసవిపై ప్రజలను అప్రమత్తం చేయండి

కలెక్టర్ రవిసుభాష్ పట్టన్‌శెట్టి

స్పందనలో వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ రవిసుభాష్ పట్టన్‌శెట్టి

ప్రజాశక్తి -అనకాపల్లి : వేసవి నేపథ్యంలో ఉపాధి హామీ కూలీలు, ఇతర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ రవి పటాన్‌శెట్టి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో స్పందన సందర్భంగా మాట్లాడారు. ఉపాధి హామీ కూలీలు ఉదయం ఏడు గంటల నుంచి 11 గంటల వరకు, అలాగే సాయంత్రం మూడు గంటల నుంచి పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పని ప్రదేశంలో మంచినీటి సౌకర్యం, ప్రాథమిక చికిత్స కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంచాయితీ, పురపాలక శాఖ, జివిఎంసి అధికారులు అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే ఇతర పరిశ్రమలు క్వారీ ఇసుక, ఇటుక బట్టీలు వ్యవసాయ రంగంలో పనిచేసే కూలీలకు, వడగాల్పుల నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పిహెచ్‌సి, సిహెచ్‌సి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. సోమవారం స్పందన కార్యక్రమానికి 214 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో జెసి ఎం జాహ్నవి, డిఆర్ఓ వెంకటరమణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

యూటర్న్ కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

కేంద్రం దిష్టిబొమ్మ దగ్ధానికి ఎఐటియుసి యత్నం... అడ్డుకున్న పోలీసులు

స్టేషన్ రోడ్ లో నిరసన తెలుపుతున్న ఎఐటియుసి నేతలు

ప్రజాశక్తి- అనకాపల్లి : విశాఖ ఉక్కు ప్రైవేటేకరణపై భిన్నమైన ప్రకటనలతో తెలుగువారి మనోభావాలతో చెలగాటమాడడంతోపాటు తాజాగా ప్రయివేటీకరణ లేదంటూ ప్రకటించి, అంతలోనే యూటర్న్ తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు, కార్మికులు 2024 ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఎఐటియుసి జిల్లా నాయకులు కోన లక్ష్మణ అన్నారు. సోమావరం స్థానిక స్టేషన్ రోడ్‌లో కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఎఐటియుసి రాష్ట్ర కమిటీ మేరకు పిలుపు కేంద్రం దిష్టిబొమ్మ దగ్ధం చేసే ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా లక్షణ మాట్లాడుతూ విశాఖ ఉక్కుపై ఈనెల 13న కేంద్ర సహాయ మంత్రి ఫగ్గిన్‌సింగ్ ప్రైవేటీకరణ ప్రస్తుతానికి లేదని, ఆర్ఎన్ఐఎల్ బలోపేతం చేస్తామని, పూర్తిస్థాయి సామర్థ్యం మేరకు స్టీల్ ప్లాంట్ పనిచేసే ప్రక్రియ ప్రారంభమవుతుందని ప్రకటించారన్నారు. దీనిపై కార్మిక సంఘాలు యాజమాన్యంతో చర్చిస్తామని చెప్పిన కొద్దిసేపట్లోనే యూటర్న్ తీసుకోవడం ఆంధ్ర రాష్ట్ర ప్రజలను, కార్మికులను కార్మిక సంఘాలను మోసగించడమే అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రజా ప్రతినిధులు నోరు విప్పాలని, లేకుంటే తమ పదవులకే అర్థం లేదని విమర్శించారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు కోరిబిల్లి జగదీష్, ఒమ్మి శ్రీనివాసరావు, వాయిబోయిన వెంకటేష్, తాకాశి దొరబాబు, జి వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో చేరిక

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర సమక్షంలో సోమవారం స్థానిక ఎన్జీఒ హెూమ్లో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెల్లి తెగల హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు డాక్టర్ నారాయణరావు ఆధ్వర్యంలో గొలుగొండకు చెందిన రెల్లి సామాజికవర్గానికి చెందిన 30 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, ఆశయాలకు ఆకర్షితులై జనసేన పార్టీలో చేరారన్నారు. గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, నేతలు వీసం వెంకటేష్, రేగుబళ్ల శివ, గొలుగొండ ఎంపిటిసి బోయిన బాల కుమారి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించకుంటే నిరవధిక సమ్మె

జివిఎంసి జోనల్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు

ప్రజాశక్తి-అనకాపల్లి : జివిఎంసి జోనల్ కార్యాలయంలో పనిచేస్తున్న పబ్లిక్ హెల్త్, నీటి సరఫరా, యు జిడి, క్లాప్ వాహన డ్రైవర్లకు కనీస వేతనం రూ.18,500 చెల్లించాలని కోరుతూ సోమవారం జోనల్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు మండల ఉపాధ్యక్షులు, జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గంట శ్రీరామ్ మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలిచ్చినప్పటికీ, కేవలం రూ.పది వేలు చెల్లించి చేతులు దులుపుకోవడంపై మండిపడ్డారు. 62 డిమాండ్లతో గతంలో ప్రభుత్వం ఒప్పందం చేసుకొని నేటికీ అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. క్లాప్ డ్రైవర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించకుంటే నిరవధిక సమ్మె చేసేందుకు వెనుకాడేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు జె సతీష్, పి సురేష్, కె దుర్గారావు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ వాకర్స్ క్లబ్ ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందిస్తున్న ఎన్‌టిఆర్ వాకర్స్ క్లబ్ సభ్యులు

ప్రజాశక్తి -అనకాపల్లి : తల వెనుక రక్తగడ్డతో బాధపడుతున్న బాలికకు స్థానిక ఎన్‌టిఆర్ వాకర్స్ క్లబ్ సభ్యులు సోమవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గవరపాలానికి చెందిన పొలమరశెట్టి దీపిక రాణి ఏడేళ్ల వయసు నుంచి తల వెనుక రక్త గడ్డతో బాధపడుతోంది. విషయం తెలుసుకున్న ఎన్‌టిఆర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ ఆధ్వర్యంలో క్లబ్బు సభ్యులు సేకరించిన రూ.ఆరు వేలు నగదును సోమవారం ఎన్‌టిఆర్ మార్కెట్ యార్డులో దీపిక రాణి తల్లి లీలకు అందజేశారు. ఈ సందర్భంగా పిల్లల చదువుకు సంబంధించిన పుస్తకాలను ఉచితంగా అందజేసేందుకు సంఘ సభ్యులు ముప్పన రాము హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఎన్‌టిఆర్ వాకర్స్ క్లబ్ సభ్యులు బొడ్డేడ రాము కాండ్రేగుల గంగరాజు, కాండ్రేగుల ఆదిబాబు శ్రీనివాసరావు, కైసర్ల చిన్న, ఆర్‌డిఒ శ్రీను, కోరాడ మల్లేష్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ఎంపిపి సూరిబాబు

ప్రజాశక్తి- అనకాపల్లి : జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలతో పని ప్రదేశంలో తగిన సౌకర్యాలను కల్పించాలని ఎంపిపి గొర్లి సూరిబాబు సిబ్బందిని ఆదేశించారు. సోమవారం మండలంలోని పాపయ్య సంతపాలెం, కొండుపాలెం గ్రామాల్లోఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనిప్రదేశంలో నీడకు టాటాకు పందిళ్లు వేయాలని, మంచినీటి వసతి కల్పించాలని, ప్రతికూలికి రోజుకు రూ.272 ఆదాయం వచ్చేలా పనులు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎపిఒ మణికుమార్, ఎపిఒ సుప్రియ, సర్పంచ్ అన్నం చెల్లయమ్మ అప్పారావు, మండల కోఆప్షన్ సభ్యులు బొండా అప్పలరాజు, మొల్లేటి మోహన్‌రావు, బలగాం సర్పంచ్ నాగ నరసింహారావు, వైసిపినేతలు పాల్గొన్నారు.

ఉపాధి పనులను పరిశీలించిన జెడ్‌పిటిసి

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : ఉపాధి హామీ పనులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జెడ్‌పిటిసి దొండ రాంబాబు కోరారు. సోమవారం మండలంలోని ఐతంపూడి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. బాలింతలు, గర్భిణులు చిన్నారులకు ప్రభుత్వం నుండి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెద్దాడ నాయుడు బాబు, కెపి అగ్రహారం సర్పంచ్ గోపిశెట్టి శ్రీను పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి- కశింకోట : మండలంలోని సుందరయ్య పేట, ఆనందపురం, కొత్తూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు ఎపిఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ, మహిళలు, రైతులు ప్రకృతి వ్యవసాయానికి మద్దతుగా ఉండాలన్నారు. ప్రకృతి వ్యవసాయం వల్ల మంచి దిగుబడులతోపాటు నేల సంరక్షణ సాధ్యపడుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెన్నెల దేముళు ,, మహిళా సమాఖ్య అధ్యక్షులు అరుణ, లక్ష్మి, బత్తిన రమణ పాల్గొన్నారు

ప్యాకేజీకి మండుటెండలో మత్స్యకారుల పాదయాత్ర

ప్రజాశక్తి -అచ్యుతాపురం : ఎపిఐఐసి పైపులైన్ నిర్వాసిత మత్స్యకారులతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ప్యాకేజీ చెల్లించాలని కోరుతూ, సోమవారం జనసేన ఆధ్వర్యంలో మండుటెండలో పూడిమడక గ్రామానికి చెందిన వందలాదిమంది మత్స్యకారులు అచ్యుతాపురం తహశీల్దార్ కార్యాలయానికి కాలినడకన వచ్చి తమ సమస్యను విన్నవించారు. 2016లో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఒక్కో మత్స్యకార కుటుంబానికి రూ.1.25లక్షల పరిహారం చెల్లించాల్సి ఉన్నప్పటికీ, ఏడేళ్లవుతున్నా ప్రభుత్వం చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అధికారులు, నేతలకు పలుమార్లు మొరపెట్టుకున్నా స్పందన లేకపోవడంతో ఆందోళన చేపట్టాల్సి వచ్చిందన్నారు.

గ్రామానికి చెందిన మహిళలు యువకులు వృద్ధులందరూ మండుటెండలో నడుచుకుంటూ ప్యాకేజీ చెల్లించాలని నినాదాలు చేస్తూ తరలివచ్చారు. మత్స్యకారుల పాదయాత్రకు జనసేన పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ సుందరపు విజయ్ కుమార్ సంఘీభావం తెలిపి, పాదయాత్రలో పాల్గొన్నారు. పాదయాత్రలో మాజీ జెడ్‌పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, బయలుపూడి రామదాసు, మేరుగు ప్రవీణ్, కొండపాలెం ,కడ పాలె, పూడిమడక గ్రామ మత్స్యకారులు పాల్గొన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ శ్రీనివాసరావుకు అందజేశారు.

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి- మునగపాక రూరల్: స్థానిక ప్రాథమిక సహకార సంఘం ఆవరణలో పాడి రైతుల ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. రోజుకు ఒకరిద్దరు దాతల ఆర్థికసాయంతో వేసవి చివరి వరకు 50 రోజులపాటు చలివేంద్రం కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. చలివేంద్రం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఎపి గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్, ఎంపిపి మళ్ల జయలక్ష్మి, ఎస్ఐ మహమ్మద్ అలీ, నిర్వాహకులను ప్రశంసించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కోనపల్లి రామ్మోహన్‌రావు, జెడ్‌పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, గ్రామరైతు సంఘం అధ్యక్షులు ఆడారి మహేష్, టిడిపి నేతలు దాడి ముసలి నాయుడు, మొల్లేటి సత్యనారాయణ వైసిపి మండల కన్వీనర్ ఆడారి గణపతి నాయుడు, జనసేన నేత టెక్కలి పరశురాం, సూరిశెట్టి కన్నారావు, కాండ్రేగుల జగ్గారావు, మళ్ల కృష్ణ, జల్లేపల్లి కృష్ణ పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలి : బూడి

విద్యార్థులతో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

ప్రజాశక్తి- కె. కోటపాడు : తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరుస్తూ, అనుకున్నది సాధించి, ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. సోమవారం మండలంలోని ఏ.కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు ఏర్పాటు చేసిన వీడ్కోలు విందులో మంత్రి ముత్యాలనాయుడు, జెడ్‌పిటిసి అనురాధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బూడి మాట్లాడుతూ కాలేజీ చదువులు విద్యార్థులకు ఎంతో కీలకమని, భవిష్యత్‌కు ఇక్కడే పునాది పడుతుందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకురావాలన్నారు.

క్వారీ క్రషర్ కార్మికుల వేతన ఒప్పందం అమలుకు ధర్నా

ఆందోళన చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలో క్వారీ క్రషర్లలో పనిచేస్తున్న కార్మికుల యూనియన్, యాజమాన్యాల మధ్య కుదిరిన 11వ వేతన ఒప్పందం తక్షణమే చేసి అమలు చేయాలని ఎఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గణేష్ పండా డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద అనకాపల్లి జిల్లా క్వారీ క్రషర్స్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేతన ఒప్పందం మేరకు కంప్రెషర్ డ్రిల్లర్లు, డ్రైవర్లు, కంప్రెసర్ యజమానులకు పెంపుదల వర్తింపు చేయాలన్నారు. అలాగే సిబ్బందికి గత జీతాలపై రూ.ఐదు వేలు, హెల్పర్లకు రూ.4000 పెంచాలన్నారు. బేటాలపై డ్యూటీకి వంద రూపాయలు పెంచి ట్రిప్పు మామూలు 50శాతం పెంచాలన్నారు. క్వారీ క్రషర్లలో పనిచేస్తున్న కార్మికులకు ఏడాదికి నెల జీతం బోనస్‌గా యాజమాన్యం ఇవ్వాలని, ఏడాదికి 12 రోజులు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని, పని ప్రదేశంలో ప్రమాదం లో కార్మికుడు చనిపోతే ఆ కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం, అంత్యక్రియలకు రూ.లక్ష చెల్లించాలని, కార్మికులందరికీ బీమా చేయించాలన్నారు. యూనియన్ అధ్యక్షులు కోన మోహన్ రావు మాట్లాడుతూ కార్మికులందరికీ పిఎఫ్ గ్రావిటీ ఈఎస్ఐ వెల్ఫేర్ ఫండ్ గుర్తింపు కార్డు వంటి చట్ట సౌకర్యాలు అమలు చేయాలని, పనిప్రదేశంలో రక్షణ సౌకర్యాలు కల్పించాలన్నారు.. అనంతరం కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. కార్మికుల ధర్నాకు సిఐటియు నాయకులు బాలకృష్ణ సంఘీభావం ప్రకటించారు. ధర్నాకు సంఘం నాయకులు ఎస్ సూరిబాబు, సిహెచ్ చిన్నారావు, జి సన్యాసిరావు, కే సత్యనారాయణ, డి జగ్గారావు, సిహెచ్ రమేష్, ఈశ్వర అప్పారావు, ఎం మహేష్ నాయకత్వం వహించారు.

వేసవి అలవెన్స్ ఇవ్వాలి

ప్రజాశక్తి-రోలుగుంట: వలసలు అరికట్టి నిరుపేదలైన కూలీలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన పనికి ఆహార పథకాన్ని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని సిపిఎం మండల నాయకులు ఈరెల్లి చిరంజీవి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గతం కంటే ఈ ఏడాది వేతనం 15 రూపాయలు పెంచి గతంలో కల్పించిన సమ్మర్ అలవెన్స్ ఇవ్వకుండా కూలీలకు అన్యాయం చేస్తుందన్నారు. మార్చి, ఏప్రిల్, మే, జూన్‌లో వేసవి సమ్మర్ అలవెన్స్ ఇచ్చేవారన్నారు. టెంట్లు లేవని, మెడికల్ కిట్లు అందుబాటులో లేవన్నారు. వేసవిలో కనీసం మంచినీరు, మజ్జిగ కూడా పంపిణీ చేయలేదన్నారు. తక్షణమే కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

హరిపాలెంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి -అచ్యుతాపురం : హరిపాలెం గ్రామంలో ఆదివారం రాత్రి ఎలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు కాండ్రేగుల సూర్యనారాయణ, మాజీ ఎంపిటిసి సభ్యుడు కాండ్రేగుల జోగినాయుడు, మామిడి శివ అప్పారావు, పాల్గొన్నారు.

టిడిపి గెలుపునకు సమిష్టి కృషి

టిడిపి కేడర్‌తో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పీలా

ప్రజాశక్తి- కశింకోట : రాష్ట్రంలోని ప్రజలందరూ చంద్రబాబు పాలన కోరుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. సోమవారం మండలంలోని కన్నూరుపాలెం కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమంలో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో కన్నూరుపాలెం టీడీపీ నాయకులు కాయల మురళి, ఉగ్గిన రమణ మూర్తి వేగి గోపికిష్ణ సిదిరెడ్డి శ్రీనివాసరావు , కుంద్రపు రాము నాయుడు, కూండ్రపు రామునాయుడు, కన్నూరి ఏరి నాయుడు, గొంతిన శ్రీనివాసరావు, చిరికి సన్యాసినాయుడు, వొమ్మి సత్యనారాయణ, కడిమిశెట్టి నరసింగరావు, పెంటకోట రాము, కలగా సోమేశ్వరరావు, కన్నబాబు, అయ్యాల నాయుడుపాల్గొన్నారు.

తుమ్మపాల సుగర్స్‌ను తెరిపిస్తా : ఎంవిఆర్

ఎంవిఆర్ సత్కరిస్తున్న మహిళలు

ప్రజాశక్తి- అనకాపల్లి : తాను రాజకీయాల్లో రాణించి, పార్లమెంటు సభ్యునిగా ఎన్నికైతే తుమ్మపాల వివి.రమణ సహకార చెక్కర కర్మాగారాన్ని తెరిపిస్తానని, చెరుకు రైతులకు, కార్మికులకు అండగా ఉంటానని ప్రముఖ పారిశ్రామికవేత్త, ముత్యాల గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు భరోసానిచ్చారు. సోమవారం స్థానిక ప్రైవేట్ కన్వెన్షన్ హాల్‌లో పార్లమెంటరీ నియోజకవర్గస్థాయి కార్యకర్తల ఆత్మీయ సభలో మాట్లాడారు. మెడికల్ కళాశాలను రప్పిస్తానని,స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు తాను ఏ పార్టీలోకి వెళ్లేది త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళా ప్రతినిధులు ముత్యాల వెంకటేశ్వరరావును ఘనంగా సత్కరించారు.

ఆందోళన చేపడుతున్న గిరిజనులు

గిరిజనుల ఆందోళన

ప్రజాశక్తి- కొత్తకోట:రావికమతం మండలం చీమలపాడు పంచాయతీలో పలు గిరిజన గ్రామాలకు రెండు నెలలు నుంచి రేషన్ బియ్యం ఇవ్వ లేదని పలువురు గిరిజనులు రేషన్ కార్డులు చూపించి సోమవారం ఆందోళన చేపట్టారు. చీమలపాడు పంచాయతీ పరిధిలో గిరిజన కార్పొరేషన్ డిపో నెంబర్ 24.లో 596 రేషన్ కార్డు కలిగి ఉన్నాయి. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ, కళ్యాణపులోవ రిజర్వాయర్ పైన వున్న కడగడ్డ, జెడ్ జోగింపేట, బంగారు బంద, అజయ్ పురం, నేరేడి బంద గ్రామాల్లో గత సంవత్సరం నవంబరు, డిసెంబర్ నెలలో ప్రధానమంత్రి గరీబ్ యోజన పథకం కింద ఇచ్చే బియ్యం కూడా ఇవ్వలేదన్నారు. జెడ్ జోగంపేట గ్రామానికి ఫిబ్రవరి మార్చి నెల బియ్యం, కడగడ్డ గ్రామానికి మార్చి ఏప్రిల్ నెల బియ్యం ఇవ్వలేదన్నారు.. బంగారు బంధ గ్రామానికి మార్చి నెల బియ్యం ఇవ్వలేదని. ఈ సమస్య పై తహసీల్దార్, పౌర సరఫరాల శాఖ అధికారులకు ఫిర్యాదు చేశామని ఉల్లి దేముడమ్మ, మూలపర్తి సోములమ్మ, సెగ్గె బాలమ్మ తెలిపారు.

శిబిరం ప్రారంభిస్తున్న సర్పంచ్

కేన్సర్ వైద్య శిబిరం

ప్రజాశక్తి -మాడుగుల: మండల కేంద్రంలో భారత నిర్మాణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం విశాఖ డైరీ పాల కేంద్రం వద్ద ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ ఎట్ల కళావతి, శ్రీనాథు శ్రీనివాసరావు ప్రారంభించారు. విశాఖపట్నంకు చెందిన ఎస్‌సిజి క్యాన్సర్ ఆసుపత్రి సహకారంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అనేకమందికి పరీక్షలు నిర్వహించారు వీరికి మరికొన్ని పరీక్షలు విశాఖలో నిర్వహిస్తామని డాక్టర్ ఇందిర తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ నారాయణమూర్తి, ట్రస్టు సభ్యులు గౌరీపట్నపు మహేష్, జాగాని ఈశ్వరరావు, పేలూరి కృష్ణారావు, చందు, మణికంఠ, మధు, గండి జోగినాయుడు, యాదగిరి గోవిందా, ఆసుపత్రి సిబ్బంది భవాని, సుందరి తదితరులు పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న విద్యార్థులు

సర్వేపల్లి వర్థంతి

ప్రజాశక్తి-గొలుగొండ:స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి రాజుబాబు ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి సోమవారం నిర్వహించారు. ముందుగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మత్స్యకారుల పొట్టకొట్టొద్దు

ప్రజాశక్తి -నక్కపల్లి :హెటిరో మందుల కంపెనీ కొత్తగా పైప్ లైన్ వేసి, వ్యర్థ రసాయన జలాలు సముద్రంలోకి వదిలి మత్స్యకారుల పొట్ట కొట్టొద్దని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం అప్పలరాజు తెలిపారు. పైపులైన్‌కు వ్యతిరేకంగా మత్స్యకారులు తలపెట్టిన శాంతియుత మహా ధర్నా 501వ రోజుకు చేరింది. సోమవారం మత్స్యకారులు చేస్తున్న ధర్నాలో అప్పలరాజు పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే పాత పైపులైన్ ద్వారా వ్యర్థ రసాయన జలాలను సముద్రంలోకి వదలడంతో ఈ ప్రాంతంలో మత్స్య సంపద నశించి మత్స్యకారులకు ఉపాధి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.కొత్తగా పైపులైన్ వేస్తే మత్స్యకారుల ఉనికికే ప్రమాదం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారులకు న్యాయం జరిగే వరకూ అండగా నిలుస్తామని, సమస్య పరిష్కారం అయ్యేవరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లు రాజు, మత్స్యకార నాయకులు గోసల కాశీరావు, పిక్కి కోదండరావు, మైలపల్లి మహేష్ బాబు, చేపల సోమేష్, కోడా కాశీ రావు, కారే భూలోక, బొంది నూకరాజు, దైలపల్లి వీర్రాజు, మైలపల్లి నరేష్, పిక్కి కోటి, కారే రాజారావు, తండేలా తాతాజీ, చోడిపల్లి రాజు, గోసల అప్పలరాజు, పిక్కి సత్తిరాజు, చొక్కా అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేపడుతున్న అప్పలరాజు, మత్స్యకారులు

ఇళ్ల స్థలాలు అప్పగించాలని వినతి

డిటికి వినతి పత్రం అందజేస్తున్న అప్పలరాజు, దళితులు

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లిలో 1984లో ఇచ్చిన ఇండ్ల స్థలాలు అప్పగించాలని నిరుపేద దళితులు డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో డిటి అశోక్‌కు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు ఆధ్వర్యంలో నిరుపేద దళితులు వినతిపత్రం అందజేశారు. 1984లో నక్కపల్లిలో తహసీల్దార్ కార్యాలయం సమీపంలో సర్వే నెంబర్ 322లో గల స్థలాన్ని ఎస్సీ కార్పొరేషన్ కొనుగోలు చేసి అప్పట్లో నిరుపేదలైన తమకు ఇంటి స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. అప్పట్లో అక్కడ ఫ్యాక్టరీలో పని చేసుకుంటూ అక్కడే నివాసం ఉండేవారమని, కనీస మౌలిక సౌకర్యాలు లేకపోవడంతో పలు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అధికారులు సూచనల మేరకు అప్పట్లో తాత్కాలికంగా ఆయా గ్రామాలకు వెళ్లిపోవడం జరిగిందన్నారు. అధికారులు స్పందించి తమకు కేటాయించిన ఇండ్ల స్థలాలను అప్పగించాలని కోరారు.

సరిహద్దు రాళ్లు ఏర్పాటు

ప్రజాశక్తి-కోటవురట్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ సర్వే కార్యక్రమంలో భాగంగా మండలంలో సర్వే పూర్తయిన గ్రామాలకు సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తహసిల్దారు జానకమ్మ తెలిపారు. సోమవారం ఆమె అన్నవరం గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సర్వే రాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండలంలో ఇంతవరకు అన్నవరం, ఎండపల్లి, సుంకపూరు, రాజుపేట, రామన్నపాలెం, జల్లూరులో సర్వే పూర్తి కాగా ఆయా గ్రామాలకు 3930 సర్వే రాళ్ళు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ఇందులో భాగంగా ఏ క్లాసు, బి క్లాసు, జిరాయితీ, గవర్నమెంట్ ల్యాండ్ కు వేర్వేరు రాళ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ప్రస్తుతం నిర్వహించే సర్వేతో దీర్ఘకాలిక సరిహద్దు సమస్యలు సమసి పోవడంతో పాటు, రైతులకు భవిష్యత్తులోనూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తవన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో గంగు నాయుడు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న తహశీల్దార్

మత్స్యకార భరోసాకు నమోదు

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో వేట నిషేధ కాలానికి సంబంధించి మత్స్యకారులకు పరిహారం అందించేందుకు గాను లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి ప్రక్రియలో భాగంగా మత్స్యశాఖ అధికారులు సోమవారం మత్స్యకారుల నుండి వివరాలను నమోదు చేశారు. ఈనెల 14వ తేదీ అర్ధరాత్రి నుండి జూన్ 15వ తేదీ వరకు వేట నిషేధ కాలంగా ప్రభుత్వం ప్రకటించింది. వేట నిషేధ కాలానికి సంబంధించి మత్స్యకారులకు 10 వేలు చొప్పున మత్స్యకార భరోసా అందించనున్నారు.ఈ మేరకు స్థానిక విఎఫ్ఏ .త్రినాథ్ మత్స్యకారులతో కలిసి సముద్ర తీరంలో ఉన్న పడవలను పరిశీలించారు.ఇంజన్ బోట్లు, సాధారణ తెప్పలు ఎన్ని ఉన్నాయి, ఇందుకు సంబంధించిన మత్స్యకారులు ఎంతమంది ఉన్నారనే విషయాలను నమోదు చేసుకున్నారు. అర్హులైన మత్స్యకారుల పేర్లను 20 వ తేదీ నుండి ఆన్లైన్లో నమోదు చేస్తారు. 26 వ తేదీన అర్హుల జాబితా ప్రచురిస్తారు. 26,27 తేదీల్లో లబ్ధిదారుల ఎంపిక జాబితాలో అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేయవచ్చునని ,మే 1, 2 తేదీల్లో మత్స్యకారులు తప్పనిసరిగా ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని మత్స్యశాఖ అధికారులు తెలిపారు. మత్స్యకార నాయకులు పిక్కి కోదండరావు, వాసుపల్లి శివ, పిక్కి సత్తియ్య, యాజ్జల లోవరాజు, సూరిబాబు పాల్గొన్నారు.

వివరాలు సేకరిస్తున్న విఎఫ్‌వో త్రినాథ్

టిడిపి నేతలకు శిక్షణ

ప్రజాశక్తి -యస్.రాయవరం:మాజీ ఎమ్మెల్యే, టిడిపి మహిళా నేత వంగలపూడి అనిత ఆధ్వర్యంలో సోమవారం అడ్డురోడ్డు పార్టీ ఆఫీసులో శిక్షణ ఇచ్చారు. ఈ సదస్సు కి నియోజకవర్గ పరిశీలకులు అల్లాడ భాస్కర్ హాజరయ్యారు. ఎన్నికల కమిటీ సభ్యులకు ఓటర్ వెరిఫికేషన్, హౌస్ హోల్డ్ మ్యాపింగ్ విధానం పై శిక్షణ ఇచ్చారు. మండల పార్టీ అధ్యక్షులు అబద్ధం, ఎన్ వెంకటపతి రాజు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్ ఇషాక్ మహమ్మద్

కంటి శస్త్ర చికిత్సకు తరలింపు

ప్రజాశక్తి -నక్కపల్లి :వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం నక్కపల్లి సిహెచ్‌సిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంటి శస్త్ర చికిత్స శిబిరం నుండి 49 మంది వృద్ధులను ఆపరేషన్లకు విశాఖపట్నం ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలకు తరలించారు. నక్కపల్లి ఆసుపత్రి నేత్రవైద్య నిపుణులు ఇషాక్ మహమ్మద్ సుమారు 70 మంది కంటి రోగులకు నేత్ర పరీక్షలు నిర్వహించారు. వీరిలో 49 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ జనార్ధన్ మాట్లాడుతూ, నక్కపల్లి సిహెచ్‌సిలో ప్రతీ రోజూ నేత్రవైద్య సేవలు అందుబాటులో ఉంటాయని, రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గొడిచెర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆప్తాల్మిక్ అధికారి మజ్జి గణపతి రావు అధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో విజన్ సెంటర్ సిబ్బంది కన్నూరి చంటి, వైద్య సిబ్బంది సేవలందించారు.

ర్యాలీ చేపడుగున్న వైద్య సిబ్బంది

కరోనాపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి -యస్.రాయవరం:మండలం కేంద్రంలో జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులతో కోవిడ్‌పై అవగాహనా ర్యాలీ నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ ఎస్.వాసంతి తెలిపారు. ఈ సందర్భంగా మలేరియా ఇంఛార్జి నోడల్ అధికారి పి.ఎస్.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు మాస్క్ ధరించి, సామాజిక దూరం పాటించాలన్నారు. చేతులు శుభ్రంగా కడుక్కుని, శానిటైజర్ వాడాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి తంటపు రెడ్డి నాగేశ్వరరావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు జి.కొండబాబు, వై అనూష, సచివాలయం హెల్త్ సెక్రటరీలు పి నూకరత్నం, పి.శ్రీరాములు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిడిపిఒ

'మిషన్ వాత్సల్య'కు 746 దరఖాస్తులు

ప్రజాశక్తి -కోటవురట్ల:కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య పథకంపై మండల సమావేశ మందిరంలో నక్కపల్లి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారి శ్రీవిద్య అంగన్వాడి కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకంకు అర్హులను ఎంపిక చేయడంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతినెలా నాలుగువేల చొప్పున ప్రభుత్వం అందజేస్తుందని, పథక నిర్వహణ పట్ల లబ్ధిదారులకు సిబ్బంది పూర్తి వివరాలు తెలియచెప్పాలన్నారు.అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఇంతవరకు 746 దరఖాస్తులు అందాయని తెలిపారు. కోటవురట్లలో 177, నక్కపల్లిలో 151, రాయవరంలో 249, పాయకరావుపేటలో 186 చొప్పున దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపి ఆర్‌డి ప్రేమ్ సాగర్ పాల్గొన్నారు.

డ్రైనేజీ వద్ద ప్లకార్డులను ప్రదర్శిస్తున్న చిన్నారులు

పారిశుధ్యాన్ని మెరుగుపరచండి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: మండలంలో ఓఎల్ పురం లో పారిశుధ్యం మెరుగు పరచాలని వినూత్న రీతిలో చిన్నారులు ప్లకార్డుల ప్రదర్శన చేశారు. గడప గడప కు మన ప్రభుత్వంలో పర్యటించిన ఎమ్మెల్యే 5 లక్షలు మంజూరు చేశారని, ఇప్పటివరకు పనులు చేపట్టలేదని గ్రామస్తులు వాపోయారు. ఇప్పటికైనా నాయకులు, అధికారులు స్పందించి పారిశుద్య పనుల చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు ప్రతిపాదనలు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:నర్సీపట్నంలో విద్యుత్ సమస్యలను అధిగమించడానికి అదనంగా 8 విద్యుత్ ట్రాన్స్ ఫారంలు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపినట్టు ఏపీ ఈపీడీసీఎల్ ఈఈ జి.సురేష్‌బాబు తెలిపారు. సాధారణ రోజుల కంటే వేసవి కాలంలో విద్యుత్ వినియోగం పెరుగు తోందని, ఈ నేపథ్యంలోనే ట్రాన్సుర్లను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. నర్సీపట్నం లో 26,600 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు.

అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

అగ్ని ప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి -కోటవురట్ల:అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక అధికారి అప్పలస్వామి సూచించారు. సోమవారం ఆయన మండలంలో పాములవాక గ్రామంలో అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణపై తీసుకోవలసిన చర్యలను మాక్ డ్రిల్‌తో ప్రదర్శించారు.రాత్రి సమయంలో ఎల్పీజీ గ్యాస్ రెగ్యులేటర్ స్విచ్ ఆఫ్ చేసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సాయికుమార్, సిబ్బంది అప్పారావు తారకేశ్వరరావు, రమేష్ బాబు, వాసు పాల్గొన్నారు.

యస్.రాయవరం:మండల కేంద్రంలోని వినయ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఫైర్ స్టేషన్ ఆఫీసర్ డి రాంబాబు అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. స్కూల్ కారస్పాండెట్ బత్తుల వాసు పాల్గొన్నారు.

ఇంటి స్థలం ఆక్రమణపై ఫిర్యాదు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలో కొత్తమల్లంపేట పంచాయతీకి చెందిన ప్రసాదుల రాజులమ్మకు కొత్త మల్లంపేట రెవెన్యు పంచాయతీలో ఆర్‌సి నెంబర్ 523ఎ/988లో 1999లో ప్రభుత్వం 2 సెంట్ల ఇంటి స్థలం మంజూరు చేసింది. అప్పటి నుండి అదే స్థలంలో పూరిల్లు నిర్మించుకుని నివాసం ఉంటుంది. గత నెల 23న ఇంటిని మరమ్మత్తులు చేయు నిమిత్తం పనులు జరుగుతుండగా తన సోదరుడి కుటుంబ సభ్యులు గొంప లోవ, గొంప దేముడు, గొంప అప్పలనాయుడు, గొంప రాజులు తన ఇంటి స్థలంలోకి వచ్చి దీనిపై తమకు హక్కు ఉందని, వాటా పంపకాలు విషయం తేలేంత వరకు ఎలాంటి మరమ్మత్తులు చేయకుండా ఈ స్థలాన్ని తక్షణమే ఖాళీ చేయాలని బెదిరించి ఇంటి కలపను ధ్వంసం చేశారని రాజులమ్మ పేర్కొంది. పోలీసులకు ఫిర్యాదు చేశానని తెలిపింది. స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశానని ఆమె పేర్కొంది.

మాట్లాడుతున్న బాధితులు

బిజెపి ఓటమితోనే దేశానికి రక్షణ

- ప్రచారభేరి పాదయాత్రలో వామపక్ష పార్టీల నేతలు

మాట్లాడుతున్న గంగారావు

ప్రజాశక్తి-యంత్రాంగం

కేంద్రంలోని మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ చేపట్టిన ప్రచారభేరి కార్యక్రమం విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో ఉత్సాహంగా సాగుతోంది. బిజెపి అనుసరిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలను నాయకులు ప్రజలకు వివరిస్తున్నారు.

విశాఖ కలెక్టరేట్ : సిపిఎం జగదాంబ జోన్ కమిటీ ఆధ్వర్యంలో పితానిదిబ్బ, భానోజీ నగర్, న్యూ పితాని దిబ్బ ప్రాంతాలలో పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై అన్ని రకాల భారాలూ మోపి తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ సంస్థలకు మాత్రమే మేలు జరుగుతోందని తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు వై.రాజు, ఎం.సుబ్బారావు, జి.అప్పలరాజు, కెవిపి చంద్రమౌళి, కె.నర్సింగరావు, కె.చంద్రశేఖర్, సంతోష్ పాల్గొన్నారు.

పెందుర్తి: ప్రచారభేరి పెందుర్తి పాత ఊరు, ఎల్‌ఐసి కాలనీ, సాగర్ కాలనీ, రెల్లి వీధులలో ఉత్సాహంగా సాగింది. సిపిఐ, సిపిఎం నాయకులు కరపత్రాలు పంపిణీ చేసి బిజెపి ప్రభుత్వ దారుణాలను వివరించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు జగన్, అప్పలనాయుడ, రమణ, సిపిఐ నాయకులు కె.నారాయణరావు, మల్లేష్, రామారావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు

మధురవాడ : 5వ వార్డు స్వతంత్రనగర్ ప్రాంతంలో ప్రచార భేరి నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, సిపిఐ జోన్ కార్యదర్శి వి.సత్యనారాయణ, ఎమ్‌డి బేగం, త్రినాథ్, సిపిఎం నాయకులు డి.అప్పలరాజు, డి.కొండమ్మ, బి.భారతి, నారాయణరావు, ఎ.ముసలినాయుడు పాల్గొన్నారు.

కంచరపాలెం : కంచరపాలెంలో ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఒ.అప్పారావు, ఎం.ఈశ్వరరావు, పి.పూర్ణ, వరలక్ష్మి, శ్రీను తదితరులు పాల్గొన్నారు

ఆరిలోవ : ఆరిలోవ గణేష్ నగర్, లక్ష్మీనగర్, ఎఎస్‌ఆర్ నగర్, శివశంకర్‌నగర్‌లో ప్రచార భేరి నిర్వహించారు. సిపిఐ, సిపిఎం నాయకులు మరుపల్లి పైడిరాజు, ఎస్‌కె.రెహ్మాన్, దేవుడమ్మ, కె.లక్ష్మణరావు, శ్రీనివాసరావు, వి.నరేంద్రకుమార్, పి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మాధవధార : జివిఎంసి 51వ వార్డు పరిధి మాధవధార, తెన్నేటినగర్‌లో ప్రచార భేరి నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పాత్రపల్లి చంద్రశేఖర్, సిపిఐ ఉత్తర నియోజకవర్గ సహాయ కార్యదర్శి నెయ్యల నాగభూషణరావు, నాయకులు వి.నల్లయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాయనబాబు, ఎం.శ్రీనివాసరావు, ఎస్.శ్రావణకుమార్, నాయుడుబాబు, సత్యనారాయణ, సత్యవతి, కె.సుధాకర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

గాజువాక : గాజువాక పరిధి దుర్గానగర్, సుందరయ్య కాలనీలో ప్రచారభేరి నిర్వహించారు. సిపిఎం, సిపిఐ నాయకులు ఎం.రాంబాబు, కసిరెడ్డి సత్యనారాయణ, అప్పారి విష్ణుమూర్తి, గంగాధరరావు, డి.శ్రీనివాసరావు, ఎం.తాతబాబు, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ సంతలో ప్రచారభేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపిఎం స్టీల్‌జోన్ కార్యదర్శి శ్రీనివాసరాజు, నాయకులు రామారావు, జి.శ్రీనివాస్, నమ్మి రమణ, బైరెడ్డి గురప్ప, యు.సోమేష్, పాల అప్పలరెడ్డి సిపిఐ నాయకులు ఎల్లేటి శ్రీనివాసరావు, ఎరిపిల్లి నందన్న, పి.సోమేశ్వరరావు, కారి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి : సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకరరావు, సిపిఎం మండల కన్వీనర్ గంట శ్రీరామ్, పార్టీ సీనియర్ నాయకులు ఎ.బాలకృష్ణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వైఎన్ భద్రం, మాజీ కౌన్సిలర్ తాకాసి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గాంధీ కూరగాయల మార్కెట్లో ప్రచారభేరి నిర్వహించారు.

తుమ్మపాల గ్రామంలో సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి రాజాన దొరబాబు ఆధ్వర్యంలో ప్రచారభేరి నిర్వహించారు. రూరల్ కార్యదర్శి చెల్లూరి నాగరాజు, వియ్యపు రాజు, డొక్కరి మోహన్, నరాల శెట్టి సత్యనారాయణ, విత్తనాల పోతురాజు, బర్నికాన సాయి, అప్పారావు నాయుడు పాల్గొన్నారు.

మునగపాక రూరల్: బిజెపిని సాగనంపాలని సిపిఎం, సిపిఐ మండల కార్యదర్శులు ఎస్ బ్రహ్మాజీ, ఎం మాధవరావు ధ్వజమెత్తారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రచారభేరి వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. స్థానిక బైపాస్ జంక్షన్ నుండి ప్రజాపరిషత్ కార్యాలయం వరకు పాదయాత్ర చేపట్టారు. కేంద్రంలోని బిజెపి నిరంకుశ విధానాలు, దానికి తొత్తుగా వ్యవహరించే రాష్ట్ర ప్రభుత్వాల అవినీతి పాలనపై పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఉభయ కమ్యూనిస్టు పార్టీల నేతలు ఆళ్ల మహేశ్వరరావు, టెక్కలి జగ్గా రావు, అల్లారపు భోగేశ్వరరావు, దాడి శివరాం, ఆడారి రామారావు, కొంతం జగదీశ్వరరావు, మల్ల సత్యనారాయణ, మల్ల రామ జోగి, అనంత కుమార్, మళ్ల సతీష్ పాల్గొన్నారు.

నర్సీపట్నంలో...

దేవరాపల్లి : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి.వెంకన్న పిలుపునిచ్చారు

అనకాపల్లిలో చేపడుతున్న ప్రచారం

సోమవారం వాలాబులో మండల కార్యదర్శి బిటి అధ్యక్షతన సిపిఎం విస్తృతస్థాయి సమావేశంలో విభజన హామీలను తుంగలో తొక్కడం, ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ, ఉపాధి చట్టం నిర్వీర్యం, ధరలు పెంపు, గిరిజన గ్రామాల అభివృద్ధిపై నిర్లక్ష్యం తదితర అంశాలలో కేంద్ర ప్రభుత్వ వైఖరిపై భవిష్యత్‌లో ఆందోళనలు తీవ్రతరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అపుడే దేశానికి రక్షణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో సిహెచ్ లక్ష్మణ, కె.సన్యాసి, సిహెచ్ దేముడు, బి నాగేశ్వరరావు, పి అప్పలరాజు, డి శంకర్, జె ఈశ్వరరావు పాల్గొన్నారు.

కె.కోటపాడు : ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని సిపిఎం మండల నాయకులు ఎర్ర దేవుడు అన్నారు. మండలంలోని కింతాడ గ్రామంలో సోమవారం బిజెపిని సాగనంపుదాం దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో ప్రచారభేరి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశ సంపదను అంబానీ, ఆదానీలకు కట్టబెట్టి, దేశాన్ని అథోగతి పాల్జేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. స్టీల్‌ప్లాంట్ వంటి ప్రభుత్వరంగ సంస్థ ప్రయివేటీకరణతోపాటు, విభజన హామీలను అమలు చేయక రాష్ట్ర ప్రయోజనాలకు గండికొడుతున్నారన్నారు. కార్యక్రమంలో. కెవిపిఎస్ నాయకులు గాడి ప్రసాదు, సింగంపల్లి చెల్లయ్య. గోపి పాల్గొన్నారు.

గొలుగొండ: కేడీపేట వారపు సంతలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార బేరి నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ, ఆదాని, అంబానీ వంటి అతి సంపన్నులకు దేశ సంపదను దోచి ఎడుతున్న నరేంద్ర మోడీని గద్దె దింపేందుకు ప్రజలంతా ఏకం కావాలన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే ప్రతి ఒక్కరిని నిరంకుశంగా కేంద్రం అణిచి వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, రైతు సంఘం జిల్లా నాయకులు మేకా సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎల్‌వి.రమణ, అల్లూరి జిల్లా నాయకులు నానాజీ, మండల కార్యదర్శి మేకా భాస్కరరావు, ఏఐవైఎఫ్ జి.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్ : వచ్చే ఎన్నికల్లో బిజెపిని గద్దెదించి దేశాన్ని కాపాడాలని స్థానిక సిఐటియు నాయకులు డి.సత్తిబాబు పిలుపునిచ్చారు. కృష్ణ బజార్ సెంటర్లో ప్రచార భేరి చేపట్టారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా, కార్మికులకు వ్యతిరేకంగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నానాజీ, గోవిందు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి-పాయకరావుపేట:ప్రతిష్టాత్మక ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ ఐఎన్‌టిఎస్‌ఓ సంస్థ ఇటీవల నిర్వహించిన ద్వితీయ స్థాయి పరీక్షలో స్థానిక శ్రీ చైతన్య ఆంగ్లమాధ్యమ పాఠశాలల విద్యార్థులు అత్యధికంగా లాప్టాప్‌లు, ట్యాబులు ప్రత్యేక బహుమతులు గెలుచుకుని తమ సత్తా చాటారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ,ప్రతి విద్యార్థి ఇటువంటి పోటీ పరీక్షల్లో పాల్గొవాలన్నారు. ఉద్ధండపురం హెచ్‌ఎం భవాని మాట్లాడుతూ, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టెక్నో కరిక్యులంతో తమ విద్యార్థులు అన్ని పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ఎజిఎం. సురేష్, కాకినాడ రీజినల్ ఇంచార్జి గోపినాథ్, ప్రిన్సిపాల్ మాణిక్యాలరావు, డీన్ విజయ్, ఎ.ఓ.విజయ్, ఒలింపియాడ్ ఇంచార్జి జోగిరాజు, ప్రైమరీ ఇంచార్జి రమ్య పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా పథకాలు

ప్రజాశక్తి -కొత్తకోట:పార్టీలకు అతీతంగా అర్హత వున్నవారందరికి సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, చోడవరం ఎంఎల్ఎ కరణం ధర్మశ్రీ అన్నారు. కొత్తకోట సచివాలయం 3 పరిధిలో గోడగలవీది, బీమరాతివీధి, మట్టా వీధి, గొల్ల వీధి లలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వపథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. మట్టా వీధిలో డ్రైన్లు, కొళాయిలు వేయా లని, గోడగలవీధిలో కాలనీ ఇల్లులు మంజూరు చేయాలని ఎంఎల్ఎకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పైల రాజు, తహసీల్దార్ మహేశ్వర రావు, ఎంపిడిఓ వెంకన్న బాబు, వైసిపి మండల కన్వీనర్ జగన్నాధరావు, డిసిఎంఎస్ డైరెక్టర్ సత్యదేవ, సర్పంచ్ లోవరాజు, ఉప సర్పంచ్ దేవా, ఎంపిటిసి పూడి దేవ, పైల చిన్నమ్ములు, వైసీపీ నాయకులు తలారి ఆదిమూరి, శీలం శంకరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మశ్రీ